ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం★ ★ Regd:- A-309.

పదమూడంతస్థుల బంగళా అంత పెద్దదైన బెలూన్ విడుదల

లాస్‌వేగాస్ జూలై 18

ఎక్కువార్తా వాహక ఉపగ్రహానికి అగ్రగామిగా అమెరికా వారు నేడు 13 అంతస్థుల బంగళా అంత పెద్దదైన ప్రహ్లాదమైన బెలూనను రాకెట్ సహాయంతో 950 మైళ్ళ ఎత్తుకు పంపారు రోదసిలోకి ఇంత పెద్ద [పరిమాణంలో] వస్తువును పంపడం ఇదే ప్రథమం దీనివ్యాసం 135 అడుగులు రాకెట్ సహాయంతో పైకిపంపిన తర్వాతఇది వ్యాప్తి చెందినది. అంతఎత్తుపైన బెలూనువ్యాప్తి చెందుతుంటాలెనుకోవానికిఈప్రయోగంజరిగినది

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

110368

చంద్రగోళంపై సరుకుల భద్రంగా దింపగల వాహక నౌకలు

క్లీవ్‌లాండ్ జూలై 18

చంద్రగోళంపైన భద్రంగా సరుకులను దింపగల చోదకుని అవసరంలేని "రోదసి నౌక"లను భారీ యెత్తున ఉత్పత్తి చేయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇప్పుడు తమ వద్ద ఉన్నట్లు ఇంజనీర్ డిక్ స్టీవ్ చెప్పారు.

ఈ దశాబ్దాంతానికి అమెరికన్ అన్వేషకులు చంద్రమండల యాత్రలు జరిపేవాటికి ముందుగా అక్కడికి సరఫరాలను చేరవేయడానికి వాటిని ఉపయోగించ వచ్చునని ఆయన అన్నారు. వి. పి

సంపుటి: 2 సంచిక: 274 ★ సికిందరాబాద్, 19-7-1962 గురువారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సౌకర్యాల అభివృద్ధికై కార్యక్రమాలు

పద్దును ప్రవేశపెడుతూ ప్రభుత్వ విధానంపై రాష్ట్రశాసనసభలో మంత్రి ఎ.సి. సుబ్బారెడ్డి వివరణ

నీటిపారుదల పథకాలకు ఈ ఏడాదిలో 3 కోట్ల 35 లక్షలు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, జూలై 18

మొదటి రెండు ప్రణాళికలలోనూ అసంపూర్ణంగా మిగిలిపోయిన ఇరిగేషన్ పథకాలను పూర్తి చేయడం విలయినంత ఎక్కువ సంఖ్యలో కొత్త పథకాలను ప్రారంభించడం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమమని మంత్రిశ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడుఅసెంబ్లీలో వివరించారు.

నాగార్జునసాగర్‌కు కాక తృతీయ ప్రణాళికలో భారీ మధ్యతరహా ఇరిగేషన్ పథకాలకు రు. 8,128 లక్షల గరిష్ట పరిమితిని నిర్ణయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

నీటిపారుదల క్రింద రు. 70752600 లకు మించని మొత్తాన్ని బహుళార్థక నదీ పథకాలపై పెట్టుబడిఖర్చు క్రింద రు 9590100 లకు మించని మొత్తాన్ని నీటిపారుదలపై పెట్టుబడి ఖర్చుక్రింద రు. 60586100 లకు మించని మొత్తాన్ని ఇరిగేషన్ పద్దులక్రింద అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

మొదటిరెండు ప్రణాళికలలోని 24 అసంపూర్ణ పథకాలకూ ఏడు నూతన పథకాలకూ 18 అదనపు నూతన ఇరిగేషన్ పథకాలకూ ఈ మొత్తాన్ని సమకూర్చడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ఈ పథకాలను అమలుపరచడం వల్ల తృతీయ ప్రణాళికలో 5 21 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు సమకూరుతాయని భావిస్తున్నట్టు మంత్రి అన్నారు.

ప్రసంగం పూర్తిపాఠం

డిమాండు 29 నీటి పారుదల క్రింద రు 7 07 52 600లకుమించని మొత్తాన్ని డిమాండు 46 బహు ప్రయోజక నదీ పథకములపై పెట్టుబడి ఖర్చు క్రింద రు 9 69 01.000లకు మించని మొత్తాన్ని డిమాండు 46 నీటి పారుదలపై పెట్టుబడి ఖర్చు క్రింద రు 9 69 01 000లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభ వారిని కోరుతున్నాను.

పథకాలకు సంబంధించిన ముఖ్యాంశాలను వివరించి మూడో ప్రణాళికలో ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి. 1962 – 63 కార్యక్రమాన్ని గురించి క్లుప్తంగా మనవి చేస్తాను.

మూడో ప్రణాళికలో నీటిపారుదల

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నీటిపారుదల కార్యక్రమం క్రింద సాధ్యమైనన్ని కొత్త పథకాలను ప్రారంభించడంతో బాటు మొదటి రెండు ప్రణాళికలలోని బకాయి పథకాలను పూర్తి చేయటానికి తలపెట్టబడింది. నాగార్జునసాగరు ప్రాజెక్టు కోసం కేటాయించిన మొత్తంకాక పెద్దతరహా మధ్య తరహా నీటిపారుదల పథకాల కోసం మూడో ప్రణాళికలో నిర్ణయించిన గరిష్ట పరిమితి రు. 3123 లక్షలు ఈ మొత్తం 24 బకాయి పథకాలకు, 7 క్రొత్త పథకాలకు మరియు అదనంగా 18 క్రొత్త నీటిపారుదల పథకాలకు సమకూర్చబడుతుంది. ఈ పథకాలను అమలు జరుపటంవల్ల మూడో ప్రణాళికా కాలంలో 5,21 లక్షల ఎకరాల భూమి నీటిపారుదల క్రిందికి వస్తుందని అంచనాపడుతుంది. వరద నివారణ కార్యక్రమం కూడ నీటిపారుదల ప్రణాళికలో ఒక భాగమే. ఈ కార్యక్రమములో గోదావరి వరద కట్టలు, చిన్న తరహా బకాయి పథకాలు, 10 క్రొత్త పథకాలు చేర్చబడ్డాయి.

వర్తమాన సంవత్సరానికి కార్యక్రమం

1961-62 లో పెద్ద తరహా మధ్యతరహా పథకాల కోసం రు 470 లక్షలు మొత్తం కేటాయించబడగా ఈ సంవత్సరం రు. 335.61 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరం ఎగువ కాల్వకు పోచంపాడు ప్రాజెక్టుకు ఒక్కొక్కదానికి రు. 40లక్షల చొప్పున కేటాయింపును తగు సమయంలో హెచ్చించాలని ఉద్దేశించ బడింది. ఈ సంవత్సరం నాగార్జునసాగరు ప్రాజెక్టు కాక ఈక్రింది పెద్ద తరహా మధ్యతరహా పథకాలు వివిధ దశల్లో ఉన్నాయి-

బహుళార్థ పథకాలు

తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాల్వ. తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాల్వ. నారాయణపురం ఆనకట్ట. తోరిగడ్డ పంపింగు పథకం. పెరవాలి వ్వ ప్రాజెక్టు పోచంపాడు ప్రాజెక్టు జెట్ పల్లి ప్రాజెక్టు స్వర ప్రాజెక్టు రడం ప్రాజెక్టు. స్వర ప్రాజెక్టు కడం ప్రాజెక్టు పైడిగాం ప్రాజెక్టు హాలేరు బిట్రగుంట కాల్వ. జుర్రేరు జలాశయాయువథకం. కె. సి కాల్వ. రాజోలుబండ మళ్ళింపు పథకం. మూసీ ప్రాజెక్టు అన్నాపూరు ప్రాజెక్టు. పాలేరు ప్రాజెక్టు రామడుగు ప్రాజెక్టు.

క్రొత్త పథకాలు

పెంబర్తి, కనుపూరు కాల్వ. [illegible]

మిగిలిన బకాయిలు పథకాలు క్రొత్త పథకాలు పరిశీలనలోనూ మంజూరు పైనూ వివిధ దశల్లో ఉన్నాయి.

నాగార్జునసాగరు ప్రాజెక్టు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 1955లో ప్రారంభమైనప్పటినుంచీ క్రమంగా సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నది. మూడో ప్రణాళికలో ఈ ప్రాజెక్టును చేసిన కేటాయింపు రు. 45కోట్లు ఈ కేటాయింపు చివరకు రు. 50కోట్లకు పెంచబడగలదని ఆశింప బడుతున్నది.

మూడో ప్రణాళిక మొదటి సంవత్సరంలో అంటే 1961-62లో సుమారు రు. 10 కోట్లు మొత్తంఖర్చుచేయబడింది ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పటి నుంచి 1962 మార్చి ఆఖరుకు చేసిన మొత్తం వ్యయం రు. 49 16కోటు వర్తమాన సంవత్సరపు 1962-63 బడెటు అంచనాల్లో చేసిన కేటాయింపు రు. 9కోట్లు అయితే ఈ మొత్తం రు. 10కోట్లకు పెంచబడుతుంది. డామ్ పైనుండి నీరు పోనిభాగంలో 150 అడుగుల ఎత్తు వరకు నిర్మించ బడింది. స్పిల్వేభాగంలో 120 అడుగుల ఎత్తు వరకు పూర్తి అయింది మొత్తం రాతికట్టడం పనిలో సుమారు 49 శాతం పూర్తి అయింది కుడివైపు ప్రధాన కాల్వ తవ్వకంపని మొదటి 50మైళ్ళలో చురుకుగా సాగుతున్నది మొత్తం పనిలో సుమారు 84శాతం పూర్తి అయింది పిల్ల కాల్వల పోడె కాల్వల త్రవ్వకం ప్రారంభం అయింది మరియు చురుకుగా సాగుతున్నది మిడివైపు ప్రధాన కాల్వ పనుల వేసుల 8మైల్లో 4186 అడుగుల పొడవుండే జంట సొరంగాలలో ఒక దాని త్రవ్వకం పూర్తి కావస్తున్నది ఎడమ వైపు ప్రధాన కాల్వత్రవ్వకం పని మొదలు 81 మైళ్ళ భాగంలో చురుకుగా సాగుతున్నది. మొత్తం మట్టి పనిలో సుమారు 29 శాతం పూర్తి అయింది ప్రధాన ఎడమ కాల్వపై 1600 అడుగుల పొడుపుగల సొరంగం త్రవ్వకం పూర్తి అయింది. పెద్దరకం కాస్ ప్రజేనేటి పనులు మరియు పంపెల పని పూర్తి అయినవి నివరించిన పరిస్థితి ననుసరించి. గ్రామాల ముంపు సంబంధించిన కార్యక్రమాన్నిబట్టి

[మిగతా 13 వ పేజీలో]

బేగంపేట విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం

బుధవారం నాడు నగరానికి వచ్చిన ప్రధాని నెహ్రూను బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వాత్సల్య పురస్కారంగా కౌగిట చేర్చినప్పటి దృశ్యం. ఇటీవలి చిత్రంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ నచార్ ప్రధానికి పూలదండ వేసినప్పటి దృశ్యం

ఫోటో: లిబర్టీ స్టూడియో.

సహజ సంపద తగినంత ఉన్నా ఎలక్ట్రిసిటీ స్థితి మెరుగుకానందుకు విచారం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 18

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అవసరమైన సహజ సంపద రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ఇతర రాష్ట్రాలతో సరితూగలేక పోతున్నదని మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో అంగీకరించారు.

భారీపరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇతర సంపదలు ఉన్నప్పటికీ పౌరులలో తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా కానందువల్ల సత్వర పారిశ్రామికాభివృద్ధికి అంతరాయం ఏర్పడిందని మంత్రి అన్నారు.

విద్యుచ్ఛక్తి పథకాలగూర్చి అసెంబ్లీలో ప్రసంగిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

తృతీయ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం 40 యూనిట్లు ఉంటుందని అఖిలభారత సగటు తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం 95 యూనిట్లు ఉంటుందని మంత్రి తెలియజేశారు. ప్రణాళికలో చేర్చిన పథకాలన్నీ సక్రమంగా అమలు జరిగితే వేళ40 యూనిట్లు యిలా ఉంటుందని మంత్రి వివరించారు.

ప్రసంగం పూర్తిపాఠం

విరివిగా విద్యుచ్ఛక్తి అభివృద్ధికి అవసరమైన వనరులన్నింటినీ ఈ రాష్ట్రానికి ప్రకృతి సమకూర్చి పెట్టినప్పటికీ విద్యుచ్ఛక్తి అభివృద్ధి విషయంలో ఈ రాష్ట్రం ఎంతో వెనుకబడి ఉన్నది. ప్రగతికి అభివృద్ధికి కొలమానమయిన తలసరి వాడకం మొదటి పంచవర్ష ప్రణాళిక మొదలయ్యే నాటికి భారత దేశంలో సగటున18 యూనిట్లుఉండగా ఆంధ్రప్రదేశ్‌లో అది 2 5 యూనిట్లు మాత్రమే ఉన్నది. మొదటి ప్రణాళికా కాలం ఆఖరుకు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి తలసరి వాడకం 7 యూనిట్లకు పెరిగింది. ఇదే కాలంలో అఖిల భారత స్థాయిలో అది 23 యూనిట్లు ఉన్నది.

రెండవ ప్రణాళికా కాలం ఆఖరుకు సగటు తలసరి వాడకం ఈ రాష్ట్రంలో 15 యూనిట్లకు పెరిగింది. అఖిలభారత సాయిలో 45 యూనిట్లకు పెరిగింది. విద్యుచ్ఛక్తి అభివృద్ధికి కావలసిన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా ఉన్నప్పటికీ కూడ ఇతర రాష్ట్రాలతో సమానముగ ఈ రాష్ట్రం అభివృద్ధి సాధించలేక పోవడం ఎంతో దురదృష్టకరమైన విషయం. ఈ విషయాన్ని క్రింద ఇచ్చిన అంకెలవల్ల తెలుసుకోవచ్చు-

పారిశ్రామికంగా వెనుకబడిఉన్నది. తగినంత విద్యుచ్ఛక్తి అందుబాటులో లేకపోవడమే ఈ వెనుకబడి ఉండటానికి కారణం. రాష్ట్రంలో పారిశ్రామీకరణంచెందేటందుకు ఈ కొరతఅడ్డొస్తున్నది.

రెండవ ప్రణాళికా కాలంలో అభివృద్ధి

మొదటి ప్రణాళికా కాలం చివర స్థాపిత ఉత్పాదకశక్తి పరిమాణం 98.9 మెగావాట్లు. రాష్ట్రం అవసరాలన్నిటి గణింపులోకి తీసుకొని ఎంతో పరిశీలన జరిపి జాగ్రత్తగా ప్రణాళికలను తయారుచేసిన పిమ్మట ఆంధ్రప్రదేశ్ రెండవ పంచవర్ష ప్రణాళిక రూపొందించబడింది. రాష్ట్రప్రభుత్వం రూ. 45 92 కోట్ల కేటాయింపును కోరగా దానిని ప్రణాళికా సంఘము రూ. 25.58 కోట్లకు తగ్గించింది, మొదటిప్రణాళికకు చేసిన కేటాయింపు రూ. 25.79 కోట్లు కాగా రెండవప్రణాళికకు చేసిన కేటాయింపు రూ. 27.58 కోట్లుమాత్రమే. 1960-61ఆఖరుకు 226 మెగావాట్లవిద్యుచ్ఛక్తి అవసరమవుతుందని అంచనా వేయబడింది ఈ అవసరాన్ని తీర్చుకోగలిగే స్థితిలో రాష్ట్రాన్ని ఉంచడం కోసం స్థాపిత విద్యుదుత్పాదక శక్తిని 245 6 మెగావాట్లకు పెంచేందుకు ఉద్దేశించ బడింది. అయితే వాస్తవానికి 114.1 మెగావాట్ల విద్యుదుత్పాదక శక్తిని మాత్రమే స్థాపించడం సాధ్యమయింది. భారత ప్రభుత్వము వారు కాము మంజూరుచేసిన కొన్ని

[మిగతా 8వ పేజీలో]

	ఆంధ్ర	మద్రాసు	కేరళ	మైసూరు	భారత దేశము.
రెండవ ప్రణాళికాకాలం ఆఖరు వాటికి తలసరి వాడకం.	15	60	80	35	45
మూడవ ప్రణాళికా కాలం ఆఖరువాటికి తలసరివాడకం*	40	100	60	60	95

* ప్రణాళికలో చేర్చిన పథకాలన్నీ అమలు జరిగిన పక్షంలోనే ఇది సాధ్యమవుతుంది. ఈ పథకాలేవంటే ఎగువ సీలేరు నాగార్జునసాగరు జలవిద్యుచ్ఛక్తి పథకంతో కలిపి శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పథకం, రామగుండం, కొత్తగూడెం.)

ఆంధ్రప్రదేశ్‌కు దక్షిణ భారతంలోని యితర రాష్ట్రాలకు మధ్య విద్యుచ్ఛక్తి అభివృద్ధి విషయంలో విపరీత వ్యత్యాసమున్నదన్న సంగతి పై అంకెలు తెలుపుతాయి రెండవ ప్రణాళికాకాలం చివరకు గ్రామాలకు చేసిన విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో కూడ పొరుగు రాష్ట్రాలు నూటికి 40 నుండి 50గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు చేయబడగా ఈ రాష్ట్రంలో నూటికి 12 కంటే కొంచెం ఎక్కువగా మాత్రమే గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది.

భారీ ఎత్తున పారిశ్రామీకీకరణకు ముందుగా కావలసినవన్నీ కూడ లభ్యమవుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

దేవయ్యా . . .



"వాళ్ళ వాళ్ళందరికీ ఉత్సాహం లియ్యడం పూర్తయింతి తరువాత తత్వం పాంటించగూడ దంటున్నారు ఏమన్నావా?"

నగరానికి ప్రధాని ఆగమనం

రాష్ట్రపతి, ముఖ్యమంత్రి ప్రభృతుల ఘన స్వాగతం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18

శ్రీమతి జయలక్ష్మి పండిట్‌తోపాటు ప్రధాని నెహ్రూ నేటిఉదయం ఇక్కడకు వచ్చారు. నగరంలో వారురెండు రోజులపాటు గడుపుతారు.

రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్. ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి ప్రభృతులు బేగంపేట విమానాశ్రయం వద్ద ప్రధానికి స్వాగతమిచ్చారు

ప్రధాని నగరంలో ఉండేరెండురోజులు రాష్ట్రపతికి అతిథిగా ఉంటారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో డాక్టర్ రాధాకృష్ణ ఉంటున్నారు.

ప్రధాని వయవించిన భారత్ సైనిక దల డకోటా విమానం పుష్పక్ నేట ఉదయం గం. 10-30 నిముకు బెంగుళూరుమంచి బేగంపేట విమానాశ్రయానికి చేరింది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ప్రధానికి స్వాగతమిచ్చారు గవర్నర్ భీమసేన్ సచార్. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రధానికి పూలమాలాలంకృతులను చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తన మంత్రివర్గ సభ్యులను ప్రధానికి పరిచయంచేశారు, కేంద్రసమాచారశాఖా మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి శాసన స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి. లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ యం. హనుమంతరావు ప్రదేశ్ కాంగ్రెస్

[మిగతా 2 వ పేజీలో]

పెరూ అధ్యక్షుని అరెస్టు

లిమా జూలై 18

నేటి తెల్లవారు జామున తిరుగుబాటు చేసిన పెరూ సైన్యం అధ్యక్షుడు మానుమెల్ ప్రాడోను అరెస్టు చేసినది. అయన లిమాసమీపంలో ఉన్న సెంట్ లారెన్స్ దీవిలో సైనిక నిఘాలో ఉంచారు జూన్ 10 వ తేదీ నాడు ఉరంభమైన అధ్యక్ష ఎన్నికలను రద్దు చేయాలన్న సైన్యం కోరికను అధ్యక్షుడు అంగీకరించవలసిన ఈ తిరుగుబాటు జరిగినది.

లిమాలో పరిస్థితి మామూలుగా ఉన్నది అయితే దేశంలోని ఇతర ప్రాంతాలలో పరిస్థితిని గురించి ఏమీ తెలియడంలేదు

రష్యా కొలంబియా దేశాలు పెరూతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నవి. ఎ. సి యువన్, ఐ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 18

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆగస్టు 12నాడు ఇక్కడ సమావేశ మవుతుంది. (పి. టి. ఐ)

పత్రికల వ్యవహారాల సంప్రదింపుల సంఘం

త్వరలో ఏర్పాటు కాగలదని శ్రీ గోపాలరెడ్డి ఆశాభావం

హైద్రాబాదు, జూలై 18

పత్రికల యజమానులు సంపాదకులు వర్కింగ్ జర్నలిస్టులకు సమాన ప్రాతినిధ్యం గల పత్రికల సంప్రదింపుల సంఘాన్ని త్వరలోనే ఏర్పాటు చేయటం జరుగుతుందని కేంద్ర సమాచార శాఖ మంత్రి బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ వర్కింగ్ జర్నలిసుల సంఘ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు

ఈ సంఘం ప్రెస్ కౌన్సిల్ వలెగాక ప్రత్యేకంగా ఉంటుందని న్యూఢిల్లీలో ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంటు మొదలైన విషయాల్ని గురించి నిమాలో చేస్తూ ఉరుపుతుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

శ్రీ గోపాలరెడ్డి ఇంకా ఇలా అన్నారు:-

వర్కింగ్ జర్నలిస్టులకు హోమీ

పత్రికల యజమానులు సంపాదకులు ఈ ప్రతిపాదనకు తమ ఆమోదాన్ని తెలిపారు

ఉద్దేశిస్తున్న పత్రికల సంప్రదింపుల

[మిగతా 6వ పేజీలో]

నగరసభలో నేడు విజయలక్ష్మి పండిట్ ఉపన్యాసం

హైదరాబాదు జూలై 18

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యిక్కడ రేపు సాయంత్రం 4-45 గంటలకు మహిళలతో మాట్లాడుతారు అఖిల భారత మహిళా సంఘం హైదరాబాదు శాఖ ఆధ్వర్యంలో యీ సభ జరుగుతుంది

శ్రీమతి విజయలక్ష్మి అధ్యక్షత వహిస్తారు. [పి. టి. ఐ.]

అన్ని శాఖలలో పదవ వంతు వ్యయకర్తనం

ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

రెవెన్యూ పద్దుకు సభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 18

వృధావ్యయాన్ని నివారించడానికి అన్ని ప్రభుత్వ శాఖలలో పదిశాతం వ్యయకర్తనానికి ఉత్తర్వు జారీచేసినట్టు రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

రెవెన్యూ జిల్లా పరిపాలన శాఖల పద్దులపై అసెంబ్లీలో రెండు రోజుల చర్చకు సమాధాన మిస్తున్న మంత్రి అవినీతి అసమర్థత వృధా వ్యయం మొదలగు వాటిని గురించి ప్రభుత్వాన్ని పరటాకిన విమర్శించడం అన్యాయం. అవాంఛనీయమని అన్నారు

నిర్వహణ పద్ధతుల విభాగం పాలనా పద్ధతులకు ప్రత్యేకించి పైళ్ళ సత్వర పరిష్కార మార్గాలను వృద్ధిచేసి పనిలో నిరంతరం కృషి కలుపుతూనే ఉన్నదని ఆయన అన్నారు

రెవెన్యూబోర్డు రద్దు సమస్య

రెవెన్యూబోర్డును రద్దు చేయాలన్న సమస్యపై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నది తుది నిర్ణయమేమి తీసుకోనలేదు అని అన్నారు

రెవెన్యూ డివిజనల్ జాయింట్ సదస్సును రద్దు చేయాలన్న ప్రతిపాదనను మంత్రి అట్టిగా సమర్థించారు. ఆ విధానం పరిశీలిస్తున్న పెట్టెక్ కమిటీ సర్వేలు స్థితిని వివిధ ప్రాంతాలలో పోలిసేశారు కొన్ని ప్రాంతాలలో మేజిస్ట్రేట్లువా వ్యవహారాలమే గాకుండా అధికారులకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలు అప్పగించడం వలన ఇక శాలూకాల పనుల పెర్పాటు కలదు చాలా వ్యయంతో కూడుకున్న పనిగాను కలది ఆచరణ సాధ్యం కాదని మంత్రి అన్నారు

గ్రామాధికారుల స్థితి

గ్రామాధికారుల వారసత్వపు హక్కులు ఈ శాలానికి అనుగుణంగా లేవుగనుక అవి పోవలసిన దేనని అన్నారు. అయితే ఇప్పుడు పదవులలో ఉన్నవారిని తొలగించే ఉద్దేశ్యం మాత్రం ప్రభుత్వానికి లేదు అయితే ఇది తమకు హక్కుగా లభించాలని వారు కోరడానికి కాదు ఏదో ఒక విధమైన పరిహారం భారికి చెల్లించ బడుతుంది. ఉన్నికృష్ణన్ కమిటి సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది

శిస్తు హెచ్చింపునకు సమర్థన

శిస్తు హెచ్చింపు ప్రతిపాదనను మంత్రి గట్టిగా సమర్థించారు. ఆ విధానం పరిశీలిస్తున్న పెట్టెక్ కమిటి సర్వేల స్థితిని వివిధ ప్రాంతాలలో దూపాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశీలించి యాలగైనా కొనగలదని అన్నారు. 10 రూపాయలు అంతకు తక్కువశిస్తుకు రూములకు

[మిగతా 6వ పేజీలో]

సమాచారం

దృష్టిని పరిశ్రమ చేయించుకుని పరిమైన కంప్ జోళ్ళకు సరసమైనధరలపై పొందాలంటే దసూర్ అండ్ సన్స్ ఆప్టిమ్యాక్ రిపోర్ట్ నం క్లినిక్ 87-ఎ. సరోజినీదేవి రోడ్. కాజీ మహల్ హోటల్ ప్రక్కన. సికింద్రాబాద్ వారి సలహామేమీతోంది ఫోన్ 72186 సమయాలు 10 నుంచి 2 వరకు 5 నుంచి 8 వరకు

పంచాంగం

గురువారం
19-7-1962

శ్రీశుభకృత్తు సంవత్సర ఆషాఢ బహుళ విదియ పగలు 12-10 వరకు శ్రవణం ఉదయం 6-27 వరకు ఉపరిధనిష్ట తెల్ల వారు జామున 4-30 వరకు వర్జ్యం ఉదయం 10-8 మొదలు 11-38 వరకు పుష్యమి శార్వరి రాత్రి 1-54 మొదలు తదియతిథి

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు నిలకడ. వత్తి కూలు నుండి. మాన దినుసు తగ్గు ముఖం. మిర్చి కళదులు తేజ

రైతులకు - అన్నిరకములైన పనలకు, ముఖ్యంగా ధాన్యాలు కొనుటకు దున్నుటకు పెట్టుబడులకు సహాయము కోరుటకు అనుకూలము

మంచిపెడలు:- ముఖ్యమైన పనులు నిర్వహించుటకు వ్యవహారనిష్కాలాలకు పెట్టుబడులకు. ప్రయాణాలకు గృహములు మారుటకు కుశ కార్యాలకు. అధికారులతో వ్యవహరించుటకు మంది మజ్యాహ్నం బంధు మిత్రులతో కలహాలు రావచ్చు. స్పెక్యులేషన్ వల్ల నష్టం వచ్చును.

ఆదృష్ట సంఖ్యలు.- 9-8 0

ఆంధ్రభూమి

గురువారం జూలై 19, 1962

పాకిస్తాన్ లో అశాంతి

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ ఉభయ ప్రాంతాలలోనూ అశాంతి నానాటికీ పెరిగిపోయి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వ్యతిరేకత ఎక్కువవుతున్నది. అయూబ్ ఖాన్ తమ్ముడుసర్దార్ బహదూర్ ఖాన్ అన్నకు ఎదురుతిరిగి రాజకీయ శక్తులను సమీకరించడానికి త్వరగా కృషిచేస్తున్నాడు అన్నగారి పరిపాలనా విధానాలను బహిరంగంగా విమర్శిస్తున్నాడు రెండుమూడు రోజుల క్రితం మంత్రి పట్టణంలో మియాం ముంతాజ్ దౌలతానా యింట్లోనుండి బహదూర్ ఖాన్ "జంగ్" అనే దినపత్రిక ప్రతినిధితో యిష్టాగోష్ఠి జరిపి, అనేక అభిప్రాయాలు వెలిబుచ్చాడు. పాకిస్తాన్ కేంద్ర మంత్రి వర్గంలో మార్పులు రావాలనీ, అఖిలపక్ష జాతీయప్రభుత్వం ఏర్పడాలనీ రాజకీయ పార్టీల పైనా, నాయకులపైనా ఆంక్షలు తొలగించాలనీ అన్నాడు. విచిత్రమేమంటే, అయూబ్‌ఖాన్ నియంతృత్వం ధర్మమా అని అదివరకటి రాజకీయ ప్రత్యర్థులంతా ఏకమై, నియంతను ఎదిరించడంలో ఐకమత్యాన్ని కనబరుస్తున్నారు ఒకప్పుడు ముంతాజ్ దౌలతానాకూ, బహదూర్ ఖాన్‌కూ చుక్కెదురు ఇప్పుడు బుజం బుజం కలిపి పని చేస్తున్నారు

మిలిటరీ నియంతృత్వాన్ని కొంచెం సడలించి పరిమితమైన "కంట్రోలు" ప్రజాస్వామ్యం అంటూ అయూబ్ ఖాన్ ప్రవేశ పెట్టేనరికి. దేశంలో అంతవరకూ అణచడుగున ఉన్న అసంతృప్తి, వ్యతిరేకత ఒక్కసారి పైకి వస్తున్నవి పశ్చిమ పాకిస్తాన్ లో అసంతృప్తి, అంతకన్న ఎక్కువగా తూర్పుపాకిస్తాన్‌లో అసంతృప్తి. తూర్పుబెంగాల్‌లో విద్యార్థులలో రాజకీయచైతన్యం ఎక్కువయింది కిందటి శనివారం చిట్టగాంగ్‌లో విద్యార్థి ప్రదర్శకులపైన పోలీసులు లాఠీచార్జి చేశారు దానికి నిరసనగా నెడు (జూన్ 19) ఢాకాలోని వివిధ కళాశాలల విద్యార్థులంతా సమ్మె చేయడానికి నిశ్చయించారు

1958 నుండి విరామంగా పడిఉన్న శరులన్నీ ఒక్కమ్మడిగా యిప్పుడు పైకి లేస్తున్నవి అసగా అయూబ్‌ఖాన్ మిలిటరీ నియంతృత్వాన్ని ప్రజలు విదిలేక భరించారుగాని దేశంలో అతనిని సమర్థించే శక్తులు తక్కువని రుజువవుతున్నది

ఈ నాలుగేళ్ల లోనూ అయూబ్ ఖాన్ సాధించినది కూడా పూజ్యం. ప్రజల స్థితిగతులలో ఏమీ మార్పురాలేదు పైగా వాళ్ల ఆర్థికస్థితి నానాటికీ దిగజారి పోతున్నది సామాన్యుల సంగతి అటుంచి రాజకీయనాయకుల గొంతు కూడా నొక్కివేయబడింది బలూచిస్థాన్‌లో అయూబ్ నియంతృత్వంపై చెలరేగిన తిరుగుబాటు నిర్దాక్షిణ్యంగా క్రూరంగా అణచివేయబడింది తూర్పు పాకిస్తాన్ సరే, పశ్చిమ పాకిస్తాన్‌కు ఒక వలసరాజ్యంగా ఉండిపోయింది.

అయితే - యీ నాలుగేళ్ల లోనూ అయూబ్‌ఖాన్ ఏమి సాధించినట్టు?- అంటే, అమెరికానుండి యితో ధికంగా మిలిటరీ సహాయం పొందాడు మిలిటరీ పాటనాన్ని అపారంగా పెంచివేశాడు. అమెరికన్లకు కూడా ఆశియారాజ్యాలలో మిలిటరీ నిరకుశరాజ్యాలంటే మోజు ఎక్కువ వాళ్లకి ప్రజాస్వామ్యమంటే జయం. అందువల్ల అయూబ్ ఖాన్ వాళ్లకి ఆదర్శప్రాయుడు ప్రాణస్నేహితుడు. చైనా పాలకవర్గం కూడా అవసరార్థం అయూబ్ ఖాన్‌కే మద్దతు నిస్తున్నవి

పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాలు ఒకరకంగా మనకు అనవసరం కావి. అక్కడ పరిస్థితులు కల్లోలంగా అస్థిమితంగా ఉంటే, వాటి ప్రభావం పొరుగుదేశమైన మనమీద ప్రసరించక తప్పదు. పాకిస్తాన్ ఏర్పడిన నాటినుండి నేటివరకూ అక్కడ ప్రజాస్వామ్యం లేదు; ఎన్నికలు లేవు, ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం లేదు.

"కంట్రోల్డ్ డెమోక్రెసీ" అనే చిన్నద్వారం తెరుస్తే అందులోంచి యింత వ్యతిరేకమైన దుమారం వస్తుందని అయూబ్‌ఖాన్ ఊహించి ఉండడు ఇప్పుడతని కర్తవ్యం ఏమిటి? తిరిగి మిలిటరీ రాజ్యాన్ని నెలకొల్పడమా కష్టమే. సంపూర్ణ ప్రజాస్వామ్యానికి కవాటం తెరవడమూ కష్టమే ఇరుకు పరిస్థితినుండి తప్పించుకుని, అసంతృప్తి చెందిన ప్రజల దృష్టిని మళ్లించాలంటే ఒకటే తరుణోపాయం: కాశ్మీర్ ఉద్రేకాలను రెచ్చగొట్టి, కాశ్మీర్ సమస్య పరిష్కారం అయితే గాని పాకిస్తాన్ సమస్యలు తీరవని చెపితే, ప్రజలు అసలు సమస్యలను మరిచిపోయి కాశ్మీర్ వైపు ఆశగా, ఇండియా ప్రభుత్వంవైపు కోపంగా చూస్తారు అయూబ్‌ఖాన్ యిప్పుడదే పని చేస్తున్నాడు. కరాచీనుండి రావల్పిండి వరకూ ప్రత్యేకమైన రైలులో ప్రయాణంచేసి ప్రతి స్టేషనులోనూ ఆగి సమావేశాలు జరిపి, కాశ్మీర్‌ను వశపరచుకోవాలని ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలిస్తున్నాడు

ప్రతిసారీ యీ చిట్కా పని చేస్తుందా అంటే నియవచ్చు రాజకీయోద్రేకాలలాంటివి పైగా అయూబ్‌ఖాన్‌కు అమెరికా మద్దతు పూర్తిగా ఉంది ప్రస్తుతఘటాన్ని దాటించివేయడానికి అది చాలు తరువాత సంగతి తరువాత చూసుకోవచ్చును కాని లేలగా పాకిస్తాన్ యుద్ధాలు కూడా యీ విధానంతోనే చేశారని యిప్పుడిప్పుడే గ్రహిస్తున్నారు ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో చైతన్యం ఉదయిస్తున్నది అయితే మైనారిటీ వర్గాలవద్దకు వచ్చేసరికి వాళ్ళంకా పాత రీతులలోనే ప్రవర్తిస్తున్నారు అంచేత ప్రస్తుతపు యీ అసంతృప్తి లోంచి మనం ఎక్కువ ఆశించలేము కాశ్మీర్ వద్ద అప్రమత్తంగా ఉండి పాకిస్తాన్‌కు యిక్కులు నెగ్గకుండా మూడడి మొక్కటే ఇప్పటలో మన కేంద్రప్రభుత్వ కర్తవ్యం చైనా పాకిస్తాన్‌లు కలిసి చుసల్ని అడకత్తెరలో పెట్టి నొక్కివేయాలని చూస్తున్నవి.

వినాయకుడి వీణ

మాన్యశ్రీ సంజీవరెడ్డిగారు తలపని తలంపుగా మొన్ననొక దృశ్యం చూపెనరికి ఆయన ఆలోచనలు పరి పరి విధాల పోయాయి ఏదో హిందీ కళాశాలకు శంకుస్థాపన చేసే మహత్తర కార్యక్రమంలో ఆయన నిమగ్నమై ఉండగా రాజధానిలో ఒకానొక వింత ఆయన కళ్ళబడింది పక్కనే కొంత దూరంనుండి సబర్బన్ రైలుబండి పోతున్నది రెలుపెట్టెల పైకప్పులపై కాలేజీ విద్యార్థులు గుంపులు గుంపులుగా కూర్చుని ప్రయాణం చెస్తున్నారట ఆ దృశ్యం చూపెనరికి ఆయన మనస్సు చింతాక్రాంతమైనది. సమాజంలోని అన్ని జీవన రంగాలలోనూ క్రమశిక్షణ ఇలా శిథిలమై పోతూంటే దేశభవిష్యత్తు ఏ గాను అని ఆయన నిర్వేదం వెలిబుచ్చారు పల్లెటూరు ప్రాంతాలలో రోడ్లపక్క చెట్లను కొట్టివేస్తున్నారు చరిత్రలో అలనాటి అశోకుడు విరివిగా బాటలపక్క పలవృక్షాలను నాటి పెంచాడు నేడు మనం అశోక వృక్షాన్ని రాత్రి హ్నంగా తీసుకొని బాటలపక్క నీడలనిచ్చే చెట్లను నరికివేస్తున్నాము. రైళ్ళలో టికెట్లు లేకుండా ప్రయాణం చయడం ఘనకార్యమని ప్రజలుభావిస్తున్నారు. చదవకుండానే పరీక్షలు ప్యాసవాలని విద్యార్థులు ప్రయత్నిస్తున్నారు-ఈ లెక్కన దేశం అభివృద్ధి చెందడం పోయి, అన్ని విధాలా శిథిలమై పోతుందని సంజీవరెడ్డిగారి ఆవేదన.

* * *

రైలుకప్పులపై ప్రయాణం చేసిన విద్యార్థిబృందాన్ని చూపెనరికి ముఖ్యమంత్రిగారికంత సైరాళ్యం కలిగితే పాలకవర్గంలోని క్రమశిక్షణా రాహిత్యాన్ని చూసినదానికల్లక్షణకుణంశాధలు పడుతున్న సామాన్యులకు ఇంకా ఎన్ని రెట్టు సైరాళ్యం కలగాలి? మాన్యశ్రీ ముఖ్యమంత్రి ఆలోచించినట్లు లేదు.

చిలకమర్తి వారి "గయోపాఖ్యానం"లో అర్జునుడు కృష్ణుడితో "నీవు నేర్పిన విద్యయే నిరర్థక!" అంటాడు యథా రాజా తథా ప్రజా అనేది అర్యోక్తి జాతిలో సమాజంలో క్రమశిక్షణారాహిత్యానికి అంకురార్పణచేసి పరపడి చూపించి పరోక్షంగా ప్రోత్సహించిందెవరు? కొంతేం ఆత్మశోధన చేసుకుంటే ఆ ప్రశ్నకు జవాబు పాలక వర్గానికి అవలీలగా తడుతుంది వరిహేను సంవత్సరాలు దేశాన్ని అనిచ్ఛిన్నంగా పాలించిన కాంగ్రెస్‌పార్టీ పెద్దలు తామెంతవరకూ క్రమశిక్షణను పాటించారు? నేడు పాటిస్తున్నారు? గాంధీజీ కాలంలో అత్యద్భుతమైన క్రమశిక్షణను పాటించి ప్రపంచానికే ఆశ్చర్య చకితులు చేసిన భారతజాతి-శ్రీ రెడ్డిగారు విస్తుపోయినట్లు-నేడింత క్రమశిక్షణా రహితంగా అన్ని కలువలనూ గాలికి వదలి-ఎందుకు ప్రవర్తిస్తున్నది? పైకి చెప్పుడుగానే జవాబు శ్రీ రెడ్డిగారికికూడా తెలుసు

* * *

"ధర్మో రక్షతి రక్షితః"-అని ఋషి సందేశం ధర్మం మనల్ని రక్షించాలి చేస్తుంది మనం ధర్మాన్ని రక్షించాలి అలాగే క్రమశిక్షణ కూడా విద్యార్థులలో క్రమశిక్షణ గురించి ఆలోచిద్దాము కష్టపడి చదవకుండా వృద్ధిలోకి వస్తామని, ప్రతిభను అరదాగా గుర్తింపు ఉంటుందని- వోటీ లేదు వాళ్ళకి చదువుకుని ఏం లాభం? వాళ్ల ప్రతిభ నిరర్థక యోగమయ్యే అవకాశముందా? లేదు అప్పుడైనవారికి ఉద్యోగం దొరుకుతుందనే హామీ ఉందా? లేదు ఫస్టుక్లాసులో ప్యాసయి నా ఉద్యోగం దొరకదు గుమాస్తా ఉద్యోగానికికూడా మంత్రుల సిఫార్సు ఉండాలి ప్రజాశక్తులు పెరుగుతున్న కొద్దీ నిరుద్యోగం పెరుగుతున్నది. పరీక్షయైన సిఫార్సు ప్రాపకం ఉంటే దమ్మిడికి కొరగాని మందుడుకూడా పెద్ద ఆఫీసరయి కూర్చుంటాడు పెద్దలు కూడా సక్రమమైన విలువలు పాటించరని తెలుసుకున్న విద్యార్థులు నిస్పృహ చెంది క్రమశిక్షణ కోల్పోవడంలో ఆశ్చర్యమేముంది? కాలేజీలో సీటు ఇవ్వడం దగ్గరనుండి అనినీతి అక్రమపాతం. కుల ప్రాంతీయ తత్వాలు విజృంభిస్తూంటే-పాలక వర్గంలో ఏపాటి క్రమశిక్షణ ఉన్నట్లు?

* * *

పోనీ ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగం దొరికితే అక్కడైనా సాధ్యాయం జరుగుతుందా అంటే అదీ హామీకూడా లేదు ప్రతిభకక్కడ రాణింపు లేదు. కష్టపడి పనిచేసినవారికి ప్రోత్సాహం లేదు కుల మత ప్రాంతీయ పక్షపాతాలనుసరించి ప్రమోషన్లు వస్తాయి అంచేత దేశకొసం కష్టపడడం? ఎందుకు కష్టపడడం? క్రమశిక్షణను మరచిపోయి అడదారులు వెతుక్కోవడమే హాయి అని ఉద్యోగులకు తెలుసు తామెంత కష్టపడినా-పలుకుబడి కులాల బలమూ ఉన్న జూనియర్‌కు ప్రమోషన్లు వస్తాయని తెలుసు అటువంటి వాతావరణంలో ప్రతిభ ప్రమాణాలను పోగొట్టుకొనకుండా క్రమశిక్షణ కోల్పోకుండా ఉండడం కష్టం

* * *

పాలకవర్గంలోనే పదవికోసం పెనగులాటలు ముఠాలు గ్రూపులు ప్రాంతీయ తత్వాలు పెచ్చుమీరిపోయినప్పుడు వాటి ప్రభావం సమాజజీవితంపై పడక తప్పదు కూకటివేళ నుండీ విలువలు సడలిపోయాయి వార్ధక్యంవచ్చి పంచేంద్రియాలు సరిగా పనిచెయకపోయినా పదవులను విడిచిపెట్టకుండా జాతీయంతో పట్టుకుని వేళ్ళాడుతున్న అగ్రనాయకులను చూసి యువతరానికి నిస్పృహ కాక ఉత్సాహం ఎక్కడనుంచి వస్తుంది? ఆటు ప్రజాసేవకులనుని ప్రచారం చెసుకునే నాయకులు ఎయిర్ కండిషన్ భవనాలలోనే తప్ప నివసించరు చర్కాఖాదీ తప్ప కట్టరు. విమానాలలో తప్ప ప్రయాణం చెయ్యరు. తమ కులం వాళ్ళకు తప్పనిసరాయంచెయ్యరు రాజకీయాలలో పొసుగుడు సంతలేరాలు తప్ప నైతిక సూత్రాలు పాటించరు

* * *

ఇంత గందరగోళంగా విలువలన్నీ మారు మారు అయిపోతూంటే మనిషన్నుకు తప్ప మరిదేనికి విలువలేకుండా పోతూంటే "అయ్యో సమాజంలో క్రమశిక్షణ నశిస్తున్నదే!" అని ఎవరైనా నిస్తుపోవడంహాస్యాస్పదంగా ఉంటుంది విద్యార్థులు రైలుబండ్లపైపెట్టెల కప్పులపై ప్రయాణం చేస్తున్నారన్నా మరింకెవరో టికెట్లు లేకుండా ప్రయాణిస్తున్నారన్నా "నన్నపరీ! నగపెట్టి చల్ల చిందినవ్!" అనే గొల్లభామ ధీమా జవాబు జ్ఞాపకం వచ్చి ఎన్నింటికని నిస్పృహ చెందడం అని విసుగుపుడుతుంది. (-గోరా)

రాజకీయ పర్యావలోకనం

భూగర్భంలో జరిగేఅణ్వస్త్రపరీక్షలఆచూకీ సేకరణ

జెనీవా జూలై 18

భూగర్భంలో అణు పరీక్షలను కనిపెట్టే ఆధునిక పద్ధతులు గురించి అమెరికా 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి సమాచారం తెలుపుతానని సూచించింది.

అమెరికన్ ప్రతినిధి వర్గనాయకుడు ఆర్థర్ హెచ్. డీన్ నేలల తరబడగా ఆగిపోయినా అణ్వాయుధ పరీక్షలనిషేధపు సంప్రదింపులు తిరిగి కొనసాగించటానికి ఈ ముఖ్య సమస్యా పరిష్కారానికి "సత్వరమే ఒడంబడిక" సాధ్యమయ్యేటట్లు చేయడానికి గత సోమవారం నాడు ఈ సూచన చేశారు.

పునః ప్రారంభమైననిరాయుధీకరణ తొలి సమావేశంలో ప్రాజెక్టు వేలదూరా లభించిన ఫలితాలను "తొలుగా పరిశీలన" జరిపే నిమిత్తం ఈ ప్రతిపాదన చేయబడింది.

ముఖ్య సమస్యలను "లోతుగా చర్చించాలనే" స్వీడన్ ప్రతినిధివర్గం చేసిన సూచన దృష్ట్యాతాని ప్రతిపాదన చేసున్నానని శ్రీ డీన్ చెప్పారు

భూగర్భ అణు పరీక్షలను కనిపెట్టే పద్ధతులను అభివృద్ధి పరచటానికి అడ్వాన్స్ తీసుకొని ప్రాజెక్టు పథకాన్ని [ఏ ఆర్. పి ఏ] జరిపిన తీవ్ర పరిశోధన అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రాజెక్టు వేలపరంగా జూలై 7న రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ డీన్ ఈ సమావేశపు ప్రారంభంలో సమర్పించారు.

ప్రాజక్టు వేలా ద్వారా 'ముఖ్యమైన అచరణాత్మక ఫలితాలు' అప్పుడే లభించినవని శ్రీ డీన్ ఈ సమావేశంలో చెప్పారు.

వీటిలో కొన్ని ఫలితాలు అభివృద్ధికి అవకాశాలు చూపిస్తున్నవి కొన్ని ఇబ్బందులతో కూడుకొని ఉన్నట్లు కనుపిస్తున్నవి" అన్నారాయన.

ఈ కార్యక్రమ సమాచారాన్ని తమ ముందున్న సమస్యలతో తోడించి వలు సమావేశాలలోనూ ఇష్టాగోష్ఠిగానూ చర్చించటానికి అమెరికా సంసిద్ధత వెల్లడించింది అన్నారు శ్రీ డీన్

"ఈ పరిశోధన ప్రాముఖ్యాన్ని గురించి మా ప్రభుత్వం సస్తుతం బ్రిటిష్ ప్రభుత్వంతో బాగా చర్చలు జరుపుతున్నది" అని ఆయన వెల్లడించారు.

మా పరిశీలనలను మెరుగులు దిద్దుకోటానికి ఈ విషయంలో ఆసక్తి గల దేశాలు ఇందుకు సంబంధించిన చర్చలలో పాలొనే తమ నిపుణులను పంపుకోటానికి అవకాశమైన గర్భాన్లు సమకూర్చగలనని నమ్మకం కలిగించటందుకు గాను అమెరికా త్వరలో తేదీ ప్రతిపాదిస్తుంది"అన్నారు శ్రీ డీన్

తమ ప్రతినిధివర సాంకేతికవర్గానికి బ్రిటిష్ వారి పర్యాటకు కాక, పరీక్షల నిషేధపు సంధి మార్గాలపై వీలీభావం త్వరలో సాధించటానికి" తోడ్పడే మూల సమస్యలపై లోతుగా చర్చలు జరగాలని భావిస్తున్నట్లు శ్రీ డీన్ చెప్పారు

ఈ సమావేశం తిరిగి ప్రారంభం కాలోయే ముందు 'మానవ జాతి భవితవ్యానికి తోడ్పడే ముఖ్యవిషయాలు' ఉండడం కూడా అంటే ఆశాభావం కలిగిస్తుందని ఆయన విమర్శించారు.

పాకిస్తాన్‌లో నూతన ప్రభుత్వం నెలకొల్పాలి

:(o):

ప్రస్తుత పరిపాలనకు దేశసమస్యలను పరిష్కరించే సామర్థ్యం లేదని అయూబ్ సోదరుని విమర్శ

రావల్పిండి జూలై 18

పాకిస్తాన్‌లోని ప్రధాన సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ప్రస్తుత ప్రభుత్వానికి లేదనీ ఈ ప్రభుత్వం స్థానే సమర్థులైన వారిలో కూడిన ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సోదరుడు సర్దార్ బహదూర్ ఖాన్ నిన్న ఇక్కడి "జంగ్" పత్రికలో ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు

ఈ సమస్యలను పరిష్కరించగల సమర్థులు ప్రస్తుత ప్రభుత్వంలో ఎవరూ లేరని ఆయన అన్నారు

అంతేకాక ప్రభుత్వం రాజకీయ పక్షాలకు రాజకీయ నేతలకు ఆంక్షలు విధించడం కూడా ఆయన విమర్శించారు.

డాక్టర్‌గా నటించిన వ్యక్తికి రెండేండ్ల శిక్ష ఖాయం

హైకోర్టు తీర్పు

ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు జూలై 18

పదియేనేండ్లకు పైగా పదరాసు ప్రభుత్వం లేదా తరువాత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంకి దాని యోగ్యత ఏమీ లేకుండానే మెడికల్ ఆఫీసర్‌గా పని చేసి, తాను వర్తిస్తున్నట్టుగా నటించి మోసగించాడనే నేరంపై రెండేండ్ల జైలుశిక్ష విధించబడిన శ్రీ కృష్ణమూర్తి హైకోర్టులో కేటుకొన్న క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను న్యాయమూర్తి పర్యాధీక్షణలో విచారించారు

ప్రాసిక్యూషన్ వాదం ప్రకారం కమలముక్కల కృష్ణమూర్తి అనే నిందితుడికి విద్యార్థిగా ఉన్నప్పుడే రెండు తడవలు దొంగతనపు నేరానికి శిక్ష పడింది 1939 లో అతడు జైలుముండి బయటికి వచ్చి భారతసైన్యంలో చేరాడు సేనలనుండి విడుదల పొందిన తర్వాత అతడు యునివర్సిటీ వారికి తాను జాన్ కృష్ణమూర్తినని మెడిల్ డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణుడైనవాడని తన సర్టిఫికేటులుపొయినవాయిరి దెప్పిడబ్బిల్లి కేటు సర్టిఫికేటులు సంపాదించుకొన్నాడు తరువాత అవిభక్త మదరాసురాష్ట్రంలో మెడికల్ ఆఫీసర్ ఉద్యోగంలో చేరాడు 1948 లో మదరాసు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన మెడికల్ ఆఫీసర్ల పరీక్షలో జేరి ఎన్నికైనాడు ఆ ఉద్యోగంలో ఎన్నో సంవత్సరాలు పనిచేశాడు మెడికల్ ఆఫీసర్ హోదాలో అతడు వేలకొలది ప్రజలకు చికిత్స చేశాడని ఆపరేషన్లూ మన్నగు నని కూడా చేశాడని తెలుస్తున్నది

1959 లో ఖమ్మం లో జరిగిన అరెస్టు దేశాలు విచారణా సంతరం మేజిస్ట్రేటు తాను మంచికర్తగా వ్యవహరించి మోసంచేసిన నేరానికి ఐ పి సి. 419 సెక్షన్ క్రింద అతనికి శిక్షవిధించాలి తూర్పు గోదావరి అడిషనల్ సెషన్సు జడికోర్టులో అపీలు జరిగినాకూడా శిక్ష మారలేదు దానికి విరుద్ధంగా ఇవ్వబడిరివిజన్ పిటిషన్‌ను పెట్టుకున్నాడు ఐ.పి.సి. సెక్షన్ 419 క్రింద శిక్షకు పాత్రుడయ్యేందుకు నిందితుడు తొలుత సెక్షన్ 416 ప్రకారం మరో వ్యక్తి శరీరానికాని మనస్సుకుకాని ఆత్మకాని నష్టం కలిగించి ఉండాలే ఈ పనివల్ల సెక్షన్‌లో చెప్పినట్లు ఎవరికీ ఏవిధమైన నష్టమూ కలుగలేదు. ఇదికూడా కాక ఈ నేరం మదరాసు రాష్ట్రంలో జరిగిందు వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని న్యాయస్థానానికి విచారణాధికారం లేదనికూడా నిందితుని పక్షాన వాదించారు

హైకోర్టు వారు శ్రీ కృష్ణమూర్తినే నిందితుడు కాదు అనీ కృష్ణమూర్తినే అన్యాయమాడి పర్సిఫికేట్లను సంపాదించుకొని ఉద్యోగంలో చేరినందున ఏ ప్రజలకు నష్టం జరిగిందో ఆ తని పరం చేయబడదో అట్టి వారి శరీరానికు మనస్సులకు మున్నగునవానికి నష్టం కలిగించి ఉండే వాడు సెక్షన్ 419 క్రింద ప్రత్యక్షంగా నష్టం కలిగించుట మాత్రమే కాకుండా నష్టం కలిగించే అవకాశంకూడా చేరి ఉన్నదని తీర్పులో తెలిపి నిందితుని చర్య 416 సెక్షన్ పరిధిలోకి వస్తున్నందున సెక్షన్ 419 ఐ. పి. సి. ప్రకారం శిక్షార్హుడైనాడని అన్నారు. జూరిస్డిక్షన్ విషయమై క్రింది రెండు కోర్టుల్లోనూ ఎత్తనందువల్ల దాన్ని ఇచ్చట ప్రస్తావించడానికి వీలులేదని హైకోర్టు నిర్ణయించింది. ఈ కారణాలవల్ల రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ముద్దీంకోర్టు జార్‌కు చెందిన శ్రీ పి. విశ్వనాథశాస్త్రి శ్రీ యుతులు పి బాబుల్ రెడ్డి గారు పిటిషనర్ నిందితుల పక్షాన శ్రీ టి. బాలిరెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతినిధిగా ప్రభుత్వం పక్షాన వాదించారు.

హైదరాబాద్ రేడియో స్టేషన్ అభివృద్ధి

:(o):

మీడియం వేవ్ శక్తిని 50 కిలోవాట్లకు పెంచే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్టు మంత్రి శ్రీ గోపాలరెడ్డి వెలడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం మీడియం శక్తిని 50 కిలోవాట్ల వరకూ పెంచే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి పత్రికా విలేఖరులతో నేడిక్కడ తెలిపారు

ఆకాశవాణి హైదరాబాదు కేంద్ర మీడియం వేవ్ శక్తి ప్రస్తుతం 15 కిలోవాట్లు ఉన్నది.

ఈ స్టేషన్‌నుంచి జరిగే ప్రసారాలు తెలంగాణా ప్రాంతంలోనే శ్రవణ యోగ్యంగా లేవనే విషయం ప్రభుత్వానికి తెలుసుననీ ఆయన అన్నారు. మీడియం శక్తివంతం చేయడంవల్ల అదిలాబాదువంటి సుదూర ప్రాంతాలలో కూడా హైదరాబాదునుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలను వినవచ్చునని ఆయన వివరించారు.

ఉర్దూలోకూడా ప్రాంతీయ వార్తా కార్యక్రమాలను ప్రసారం చయడం ప్రస్తుతం సాధ్యమాదనీ అభివృద్ధి జరిగిన అనంతరం ఈ విషయాన్నికూడా పరిశీలించడం జరుగుతుందనీ శ్రీ గోపాలరెడ్డి అన్నారు

లాహోర్‌లో అణుశక్తి ప్రయోగశాల స్థాపన

కరాచి జూలై 18

లాహోర్‌లోని అటామిక్ ఎనర్జీ సెంటర్ వద్ద ఒక ప్రయోగశాలను నిర్మించాలని 'ది' ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజన్సీ సిఫార్సు చేసింది ఇక్కడ ప్రాస్పెక్టు పాకిస్తాన్లో హైడ్రోలాజికల్ సమస్యల్ని శోధించేందుకు స్రేవర్ సాంకేతిక పద్ధతి ఉపయోగిస్తారు. ఆ పరిశోధన ఈ ప్రయోగశాలకు కావలసిన పరికరాలను దాదాపు 25000ల డాలర్ల విలువగలవాటిని సరఫరా చేస్తుంది. పాకిస్తాన్ అటామిక్ ఎనర్జీ కమిషన్ శాస్త్రజ్ఞులు స్వీడన్‌లో శిక్ష పొందుతారు. స్వీడన్‌లో అలాంటి ప్రయోగశాల స్థాపించబడింది.

(వి.వి.ఎస్.ఎస్.)

చిత్తూరులో లోకసభ స్థానానికి ఉపఎన్నిక

వచ్చేనెల 25 వ పోలింగ్

హైదరాబాదు జులై 18

చిత్తూరు లోకసభ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో వచ్చేనెల 25 న జరిగిన పోలింగు జరుగుతుంది.

బీహార్ గవర్నర్ గా నియమితులైన శ్రీ అనంతశయనం అయ్యంగారు లోకసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన కారణంగా చిత్తూరు నియోజకవర్గంలో ఉపఎన్నిక జరపవలసింది.

ఉపఎన్నిక కార్యక్రమంనామినేషన్ల దాఖలుకు గడువు జులై 26 నామినేషన్ల పరిశీలనజులై 28 న ఉపసంహారణకు తుదిగడువు జులై 30 పోలింగుఅవసరమైన పక్షంలో ఆగస్టు 25 న జరుగుతుందని ఎన్నికల ప్రధానాధికారి నేడు ప్రకటించారు.

పి.టి.ఐ

మునిసిపల్ సిబ్బంది సహకార సంఘం పాలకవర్గ ఎన్నిక

రాజమండ్రి జూలై 18

రాజమండ్రి మున్సిపల్ సిబ్బంది సహకార సంఘ వార్షిక సమావేశం శనివారం సాయంత్రం అధ్యక్షుడు శ్రీ చెరుకు వాడ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ బి రామకృష్ణ చదివిన ఆడిట్ కాపీడ్డ జమా ఖర్చుల నివేదిక వరిపాలన నివేదిక-అంచనాలుఆమోదింపబడినవి. మారిన పాలకవర్గఎన్నిక పక్షకు శ్రీ ఎం రాధాకృష్ణఅధ్యక్షత వహించారు.

పాలకవర్గానికి యీ క్రింది వారు ఎన్నికైనారు. శ్రీయుతులు చెరుకు వాడ వెంకటేశ్వరరావు. ఇల్లాపు అదివారాయణ పి జాన్ ఆలెగ్జాండరు కొమ్మూరి రాజు కోళ్ళ వాగరాజు ముత్యాలపాలెం పొతురాజు ముత్యాలచిన అప్పలస్వామి ఎన్నికైనారు. సుమారు 600 మంది సభ్యులు యీసమావేశంలో పాల్గొన్నారు.

పాకిస్తాన్ అణుశాస్త్రజ్ఞులకు ఫ్రాన్సులో శిక్షణ

కరాచి, జూలై 18

పాకిస్తాన్ ఫ్రాన్సుదేశాలు అయా దేశాల్లోని అటామిక్ ఎనర్జీ కమిషను రెండింటికి సంబంధించిన ఒక ఒప్పందానికి రాయబారాలు ఇటీవల పాకిస్తాన్ అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టరు ఎ. హెచ్. ఉస్మానిఫ్రాన్సుకు వెళ్ళినప్పుడు పూర్తి అయ్యాయి ఈ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ అణుశాస్త్రజ్ఞులు యింజనీరు ఫ్రాన్సులో శిక్షణ పొందుతారు విషయనినిమయం శాస్త్రజ్ఞుల రాకపోకలు ఉంటాయి.

[వి వి ఎస్.ఎస్.]

భూటాన్‌కు దళాంశ నాణాలు

గాంటక్. జులై 18

భూటాన్‌లో దశాంశనాణాల పద్ధతి ప్రవేశ పెట్టబడనున్నది. భారతదేశంలోని నాణాలవద్దతే ప్రస్తుతం భూటాన్‌లో ఉంది దీన్ని తీసివేస్తారు. నాణాల పద్ధతి సమరూపం వాణాలను భారతదేశంలో ముద్రించమని చేసిన కోర్కెను మానుకొన్నారు. దశాంశ నాణాల పద్ధతి ఎప్పుడు ప్రవేశపెట్టేది తెలియడంలేదు.

[వి వి ఎస్. ఎస్.]

నెహ్రూ ఆగమనం

(1వ పేజీ తరవాయి)

అధ్యక్షులు శ్రీ జి బ్రహ్మయ్య. నగర మేయరు శ్రీ రామమూర్తిరాయుడు బీహార్ రాజకుమారుడు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావులను ప్రధానికి ముఖ్యమంత్రి పరిచయం చేశారు

పార్లమెంటు సభ్యులు. శాసనసభ్యులు. కౌన్సిల్ సభ్యులు. ఇతర అధికార

విద్యుచ్ఛక్తి శాఖ జడ్జెట్ పద్దులు

(1వ పేజీ తరువాయి)

కళశాలకు అవసరమయిన అనుమతిని యువ డలో ఇరిగిన

అయ్యమే 1310 మెగావాట్ కొరత పరిష్కరించే ముఖ్యకారణం రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో అదనంగా కొత్తవరకైనా విద్యుత్పాదక శక్తిని సాధించడం జరిగి దుంటే అందుకు కారణం మొదటి పంచవర్ష ప్రణాళికకు పంపబడిన వివిధ శాఖాయి పథకాలు మూతపడినాని రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరు చేసిన క్రొత్త పథకాలలో ఎదీకాదు రెండవ ప్రణాళిక కాలం ఆఖరు అయ్యేసరికి మొత్తంగా సాధిత విద్యుత్పాదక శక్తి 818 మెగావాటు ప్రస్తుత ఈరాష్ట్రంలో మూడ్ కండ్, తుంగభద్ర డ్యాము పూర్తి. కృష్ణాహంగరుల వద్ద మూడు జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలు విశాఖపట్టణం, విజయవాడ నెల్లూరు, హైదరాబాదు రామగుండములవద్ద అయిదు థర్మల్ కేంద్రాలు పని చేస్తున్నాయి

మూడవ ప్రణాళిక కాలంలో ఆంధ్రరాష్ట్రానికి మొత్తం విద్యుచ్ఛక్తి అవసరాలు 190 మెగావాట్లు కాగా ప్రణాళిక కాలం ఆఖరయ్యే సరికి ఈ అవసరాలు 891 మెగావాట్లకు పెరగడం జరుగుతుందని తలచబడుతున్నది

మూడవ పంచవర్ష ప్రణాళిక

పారిశ్రామిక వృద్ధికి విద్యుచ్ఛక్తి ఎంతో ముఖ్యం విద్యుచ్ఛక్తి విషయంలో రాష్ట్రం చాల వెనుకబడి యున్నది ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించినంతవరకు రు 90 కోట్ల వితియోగానికి ఉద్దేశించబడింది అయితే యితరరంగాలకు కూడ సమాన ప్రాధాన్యం యివ్వవలసిన అవసరం ఉన్నందువల్లను రాష్ట్రంలో ఆదాయ మూలాల స్థితి కష్టంగా ఉన్నకారణంగాను ప్రణాళిక కేటాయింపును రు 90 కోటు కుదగ్గించవలసివచ్చింది వివిధ పథకాలకు సంబంధించిన పనుల స్థితి సంక్షిప్తంగా యీక్రింద వివరించబడింది

మాచ్‌కండ్ జలవిద్యుచ్ఛక్తి పథకం

యూనిట్లు ఇరుకూడ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నాయి. వీటి స్థాపిత శక్తి 114.75 మెగావాట్లు ఇండియాలో వాస్తవంగా ఉత్పత్తి అవుతున్నది సుమారు 83 మెగావాట్లు మనరాష్ట్రం వాటా సుమారు 65 మెగావాట్లు జూలపుట్ జెన్‌రేటర్లే నిర్మాణం తలపులు స్త్రీములు మరమ్మతులు ఈ ప్రాంతంలో రోడ్లు వంతెనల నిర్మాణంవంటి కొన్నిపనులు 1962 63 లో నిర్వహించబడతాయి మాచ్‌కండ్ జల విద్యుచ్ఛక్తి పథకం కోసం బడ్జెటులో రు 47,00,100 లు కేటాయించటం జరిగింది

తుంగభద్ర జల విద్యుచ్ఛక్తి పథకం

ఈ మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరుచేసిన పథకం యిది ఆంధ్రప్రదేశ్ మైసూరు రాష్ట్రాలు 41 శాతంలో సంచుకోవాలి మొదట దశ పనులు పూర్తి అయ్యాయి ఒక్కొక్కటి 9 మెగావాట్లు శక్తిగల రెండు విద్యుత్ కేంద్రాలు 1961లో పనిచేయడం ప్రారంభించాయి అయితే ఆయిదవ యంత్రం విషయంలో భారత ప్రభుత్వం వారు అది రెండవ ప్రణాళిక పరిధిలో చేరదని చెప్పారు అందువల్ల ప్రణాళిక కాలం ఆఖరయ్యే వరకు విదేశీ మారక ద్రవ్యం లభ్యం చేయబడలేదు తత్ఫలితంగా మిగిలిన 9 మెగావాట్లు యూనిట్లు ఇంకా స్థాపించవలసి ఉన్నది "యన్న పరిపతి క్రింద 1961 ఏప్రిలులో పాంటూకు యంత్రాలకు ఆర్డర్లు అవడం జరిగింది 1963 అంతానికి ఈ యంత్రపని చేయడం ప్రారంభమవుతుందని ఆశించబడుతున్నది

తుంగభద్ర నెల్లూరు హైడ్రో థర్మల్ పథకం

అతి త్వరితంగా అభివృద్ధి అవుతున్న విద్యుచ్ఛక్తి అవసరాలకు అనుగుణంగా ఈ పథకం ఎంతో ముఖ్యమైందని రెండవ ప్రణాళిక ప్రారంభంలో ఇది మంజూరుకు పెట్టబడింది. దీని క్రింద ఒక్కొక్కటి 9 మెగావాట్లు శక్తి ఉన్న మూడు జలవిద్యుచ్ఛక్తి యూనిటు రెండు డ్యాము విద్యుత్కేంద్రం వద్ద ఒకటి కెనాలు విద్యుత్కేంద్రం వద్ద 30 మెగావాట్లు ఉష్ణ విద్యుచ్ఛక్తి యూనిట్టు ఒకటి నెల్లూరువద్ద స్థాపించబడుతాయి ఈ పథకం కూడ రెండవ ప్రణాళిక వ్యవధిలో చేరదని ప్రకటించడంవల్ల ప్లాండుకు లోబడి 1964 ఏప్రిలులో మాత్రమే ఆర్డరు ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు జలవిద్యుత్పాదక యంత్రాల నిర్మాణం చాలవరకు పూర్తి అయింది కొన్ని భాగాలను ఆధరచేయడం మొదలయిది యంత్రాలను స్థాపించడము ఈ సంవత్సరములో ప్రారంభమవుతుంది యంత్రాలన్నింటిని 1963 ఆఖరయ్యే సరికి పని చేయించడము మొదలవుతుందని ఆశించబడుతున్నది.

నెల్లూరులో స్థాపించబడే 30 మెగావాట్ల థర్మల్ సెట్టు నిర్మాణము కూడ చాలవరకు పూర్తియింది ఇదిజపానులో తయారవుతుంది విద్యుత్కేంద్ర భవనాలు రైల్వేలైను మొదలైన సిలు పనులు త్వరలోనే ప్రారంభించబడుతాయి. యంత్రాలు పరికరాల స్థాపన ఈ ఆర్థిక సంవత్సరములోనే మొదలవుతుంది దీనినిబట్టి హైడ్రో సెట్టు థర్మల్ సెట్టు రమారమి 1963 సంవత్సరాలకి పని ప్రారంభిస్తాయని తెలుస్తూవున్నది

బడ్జెటులో ఈ పథకంకోసం రూ. 4,55,67,000 లు కేటాయింపు చేయబడింది

పై పథకాలకు సంబంధించిన స్థాపిత ఉత్పాదిక శక్తిలో ఈ ప్రభుత్వం వాటా సుమారు 68 మెగావాట్లు ఇదికాక నెల్లూరు వద్ద 30 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభ్యమవుతుంది

ఎగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం

ఇది రెండవ ప్రణాళిక పథకంగా మంజూరు చేయబడింది అయితే రెండవ ప్రణాళిక కాలంలో విదేశీ మారక ద్రవ్యాన్ని కోరకూడదని ఆదేశమిచ్చి ప్రణాళిక సంఘమువారు లాంఛనప్రాయంగా రూ. 40 లక్షలుమాత్రమే ఈ పథకానికి కేటాయించారు తరువాత ఈ కేటాయింపును రూ. 350 లక్షలకు పెంచారు పూర్తయి తరువాత ఈ పథకంవల్ల 120 మెగావాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిఅవుతుందని ఆశించబడుతున్నది

నీటిపారుదల విషయంలో 1961 62లో గణనీయమైన అభివృద్ధి జరిగింది అయితే ఒరిస్సా ప్రభుత్వం వారి అభ్యంతరం

మిగతా 4వ పేజీలో

జాతీయ సమైక్య సాధనకృషిలో పోలీసువారి పాత్ర

—*—

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రత్యేక సంఘం పరిశీలన

న్యూఢిల్లీ జూలై 18

జాతీయ సమైక్య సాధనకృషిలో పోలీసువారి పాత్రను పరిశీలించి పొలకసంబంధమైన చర్యలను సూచించడానికి కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ శాఖాలుకు ఒక సంఘం కృషి సాగిస్తున్నది పోలీసు శాఖల్ని జాతీయదళంగా రూపొందించడం, జాతీయ సమైక్య పరిరక్షణలో పోలీసువారి కృషి- ఈ రెండింటి దృష్ట్యాం పరిశీలన జరుగుతుంది ఈ సంఘం యీ క్రింది సూచనలను పరిశీలించగలదు

పోలీసుశాఖ సమైక్యత పరిరక్షణ కోసం అఖిల భారత పోలీసు కమీషనర్ నెలకొల్పాలి. కేంద్ర లోక పోలీసు శాఖను పటిష్ఠ పరిచి పోలీసుశాఖలోని ఖాళీగా వున్న దృక్పథాలను కలిగివెటి సమన్వయపరచడం అన్ని రాష్ట్రాలకు ఒకే పోలీసు మాన్యుయిల్ పుస్తకాలి వివిధ రాష్ట్రాలలోని పోలీసు కమిషన్ల సిఫారుసులను సమన్వయ పరచాలి ఒక రాష్ట్రంలోని పోలీసుశాఖలో కొంత మంది అధికారులను తదితర ఉద్యోగులను రాష్ట్రం నెలుపలనుంచి తీసుకోవాలి. పోలీసుశాఖలోని సిబ్బందికి ఉద్యోగులకు కేంద్ర శిక్షణ పథకం ఏర్పాటు దేశమంతటికి సరిగ్గానే పోలీసు ఉద్యోగులకు ఒకే శిక్షణ పథకం వర్తింపచేయాలి

ఇప్పటికే పున్న ఉద్యోగులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలి వారి కుటుంబాలకు వారి పిల్లలకు వైద్య సౌకర్యాలు కల్పించాలి పోలీసు వారిపై రాజకీయ ప్రభావం లేకుండా చూడాలి పోలీసు శాఖవారి సామర్థ్యం, సక్రమ ప్రవర్తనలను అభివృద్ధి చేయాలి.

రుమేనియా ఉపాధ్యాయ సిబ్బందికి శిక్షణా కోర్సులు

బుఖారెస్టు జూలై 18

దక్షిణ రొమేనియా ప్రావిన్సులో నివసిస్తున్న చోట ఉపాధ్యాయులు భాషా సాహిత్య చరిత్ర పాఠాలు నేర్చుకుంటారు కోర్సులు ఆగస్టులో జరుగుతాయి

ఈ కోర్సులు జరగడం ఇదే మొదటిసారి వీటివల్ల ఉపాధ్యాయులు సిబ్బందికి నిపుణులూ పరిశోధకులూ మొదలైనవారు రుమేనియా శాస్త్ర విజ్ఞాన సంస్థలలో ప్రత్యక్ష సంబంధం తెలిగి విజ్ఞానం పెంపొందించుకోడానికి వీలుంటుంది.

విదేశ పండితులు వీటిని నడిపిస్తున్నారు విదేశ విద్యార్థులు విజ్ఞాన వీటివల్ల పెంపొందుతుంది [illegible] ఉపాధ్యాయులూ పాల్గొనడానికి వీలుకూడా ఏర్పడుతోంది. మొదటిలో 18 దేశాలనుంచి 46గురు శాస్త్రవేత్తలు 46గురు ఉపాధ్యాయులు [illegible] విద్యార్థులూ పాల్గొనగా ఈ యేడు వివిధ దేశాలనుంచి 120 మంది హాజరవుతారు.

పబ్లిక్ ఎక్కౌంట్ల సంఘం

న్యూఢిల్లీ జూలై 18

శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షతక్రింద పబ్లిక్ ఎక్కౌంట్ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై 1960-61 వ సంవత్సరపు రైల్వేల కేటాయింపు పద్దులనూ 1962వ సంవత్సరపు రైల్వేల అడిట్ వేదికను పరిశీలించింది.

ఇరిగేషన్ శాఖపద్దులు

(1 వ పేజీ తరువాయి)

నాగార్జునసాగరు రిజర్వాయరుక్రింద శివార్లలోసహా 46 గ్రామాలు మునిగిపోతాయి సుమారు 4083 కుటుంబాలు నిరాశ్రయమవుతాయి. ఆ కుటుంబాలకు పునరావాసం కల్పించడంకోసం కడప గుంట అడవిదేవలపల్లి కల్లేపల్లి తుమ్మరకోడులలో 4 కేంద్రాలు ఏర్పాటుచేయబడాయి ఇప్పటికే 481 కుటుంబాలకు పునరావాసం కల్పించడం జరిగింది. ముందు కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని మిగిలిన కుటుంబాలకు పునరావాసం కల్పించే పని సాగుతుంది. భూముల సేకరణ ఆయకట్టు స్థానికీకరణ పని జరుగుతున్నది

తుంగభద్ర ఎగువ కాల్వ

తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు మైసూరు ఆంధ్ర ప్రభుత్వాల ఉమ్మడి పథకం ప్రాజెక్టు ఎగువ భాగాలలో ఉమ్మడి భాగానికి సంబంధించిన పనిని తుంగభద్ర బోర్డు నిర్వహిస్తున్నది మిగతా పనులను ఆయా రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి మన రాష్ట్రంలో మధ్య పెన్నారు దక్షిణ కాల్వవని 44వ మైలువరకు కుడి కాల్వవని 25వ మైలు వరకు మరుకుగా సాగుచున్నది 68వ మైలు మంచి 116వ మైలు వరకు ప్రధాన కాల్వవని ఉరవకొండ కట పని పూర్తి అయింది. ఈ సంవత్సరం ఆంధ్ర పాంతంలోని పనులకోసం రు 51లక్షల మొత్తం కేటాయించబడింది మరియు ఉమ్మడి పనులకోసం మన ప్రభుత్వం వాటాకింద రు. 69లక్షల మొత్తం తుంగభద్ర పాజెక్టు ఆధీనంలో ఉంచడం జరిగింది. ఈ సంవత్సరానికి కేటాయించిన రు. 110లక్షల మొత్తంకాక మరో రు. 40 లక్షలు పెంచడానికి ఉద్దేశించబడింది. ఈ పథకం మొదటిదశ మూలంగా ఆంధ్ర ప్రాంతంలో 1 19 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుంది

ఎంతేధారి ప్రాజెక్టు

ఈ పథకంలో పేరడివద్ద బ్యారేజి మొదటిదశ గొట్టవద్ద డామ్ (రెండవ ఎత్తు) చేరిఉన్నాయి. ఈ పథకంవల్ల శ్రీకాకుళం జిల్లాలోని తరుగు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుంది.

నెండి బ్యారేజిని దానినుండి ప్రారంభమయ్యే కుడి ఎగువ కాల్వను మూడో పథకాల కాలంలో సుమారు రు 100 లక్షల ఖర్చుతో పూర్తి చేయాలని సంకల్పించబడింది. దీనివల్ల 20 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ బ్యారేజి కాల్వల నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక పనులు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం ఈ పథకంకోసం రు 10 లక్షల మొత్తం కేటాయించబడింది గొట్టవద్ద డామ్ నిర్మించి ఇరువైపుల రెండు కాల్వలు త్రవ్వడానికి సంబంధించిన భారీ పథకం కేంద్ర జలవిద్యుత్ సంఘం వారి సాంకేతిక ఆమోదం లభించగానే ప్రారంభించబడుతుంది ఈ ప్రాజెక్టువల్ల మొత్తం 8 82 లక్షల ఎకరాల పైరు ప్రాంతం పారుదల క్రిందికి వస్తుంది

రాజోలిబండ మళ్ళింపు పథకం

ఆనకట్ట సలమూ కాల్వ మొదటి 28 మైళ్ళ భాగమూ మైసూరు రాష్ట్రములో వున్నవి. కాల్వలో మిగతా భాగం 59 మైలుదాకా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది 65 వ మైలువరకు నిర్మాణం పూర్తి అయింది మిగిలిన పని భాగం సాగుతున్నది. 56 వ మైలు వరకు 59 173 ఎకరాలకు పారుదల కల్పించడంకోసం నీరు వదలబడింది. మొత్తం 87 000 ఎకరాల మేరకు ఆయకట్టు స్థానికీకరణ పని పూర్తిగా అయింది వర్తమాన సంవత్సరానికి బడ్జెటులో రు 20 లక్షల మొత్తం కేటాయించబడింది

కడిం ప్రాజెక్టు

కడం డామ్ పునరుద్ధరించి, డామ్ రక్షణకు నిర్ణీత పరిమాణాల మేరకు అభివృద్ధిచేసి రెండో పంట ఋతువులో 20 000 ఎకరాలకు అదనంగా నీటిపారుదల కల్పించడానికి వీలుగా రిజర్వాయరు శక్తిని పెంచే కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. ఈ సంవత్సరం దీనికోసం రు 40 లక్షల మొత్తం కేటాయించబడింది

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు గ్రామంవద్ద గోదావరి నదిపై నిర్మించబడే ఈ ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో 3 లక్షల 60 వేల ఎకరాలకు నీటిపారుదల కలుగజేస్తుంది. తెలంగాణాకు ఈ ప్రాజెక్టు అత్యంత ఆవశ్యకమైనట్టిది. నదిజలాల వివాదంపై భారతప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునేలోగా 1961 పనవంత్సరానికి పూర్వం మంజూరైన ప్రకారం గోదావరి ఉత్తరపు కాల్వలు లభ్యమయ్యే 63 శతకోటి ఘనపుటడుగుల నీటిలోనుంచి ప్రస్తుతానికి 41 శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించుకోవాలని ప్రతిపాదించబడింది. దీనికి సంబంధించిన ప్రాథమిక పనులు జరుగుతున్నాయి రాష్ట్ర మూడో ప్రణాళికలో ఈ ప్రాజెక్టుకోసం కేటాయించిన మొత్తం రు.400 లక్షలు. ఈ సంవత్సరం దీనిపై ఖర్చు చేయడానికి రు. 11.40 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరం ఈ కేటాయింపును మరో రు 40 లక్షలు అధికం చేయడానికి తలపెట్టబడింది. ఈ ప్రాజెక్టువని ప్రారంభించడానికి ప్రణాళిక సంఘంనుండి అనుమతి ఇంకా రాలేదు.

కె. సి. కాల్వ

కె సి కాల్వలైనింగు 74వ మైలు వరకు 1958లో పూర్తిఅయింది సుంకేశుల ఆనకట్టకు వాలుతలవులు విగించడం లింకు కాల్వ ప్రత్యేకం దాదాపు పూర్తి అయినాయి 74వ మైలునుంచి 190వ మైలువరకు కాల్వ అభివృద్ధికి సంబంధించిన మిగతా పనులు క్రొత్త పిల్ల కాల్వల త్రవ్వకం 1958లో

(మిగతా 4వ పేజీలో)

రూపాయి కరెన్సీ దేశాలనుంచిదిగుమతులు

న్యూఢిల్లీ జూలై 18

భారత ప్రభుత్వ శాఖలు అభివృద్ధి విభాగం పబ్లిక్ రంగంలోని కార్పొరేషన్‌లో లావాదేవీలు గలసిసలు వాడకం దారు యాపాయి కరెన్సీ దేశాల నుంచి వాటిలో తీసుకున్న వాణిజ్య ఒప్పందాల మేరకు సరుకుల దిగుమతికై పెట్టుబడులకోసం దరఖాస్తులను నేరుగా న్యూఢిల్లీలోని ఎగుమతులు దిగుమతుల చీఫ్ కంట్రోలరుకు పంపాలని నేడోత దిగుమతి వాణిజ్య కంట్రోలు ప్రకటనలో తెలియజేశారు ఆదరఖాస్తులను ఆర్థికతను బట్టి పరిశీలిస్తారని వారు కోరిన సరుకు లభ్యాలభ్యాలను కూడ దృష్టిలో పుంచుకు టారనికూడ పేర్కొనబడింది దరఖాస్తులను పూర్తిచేసి అసరుకులు అత్యవసరమన్న దృవ పత్రాన్ని జతచేసి పంపాలి అభివృద్ధి శాఖలో లావాదేవీలు గలవారు ఆశాఖద్వారా పంపాలి పబ్లిక్ రంగం కార్పొరేషను ప్రభుత్వశాఖలనుంచివచ్చే దరఖాస్తులతో విదేశ మారకద్రవ్యం విడుదలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదం యిచ్చినట్లు తెలియచేయాలి.

చిటగాంగ్ లాటీచార్జీకి ఢాకావిద్యార్థుల నిరసన ప్రదర్శన

ఢాకా జూలై 18

గతశనివారం చిటగాంగ్ విద్యార్థి ప్రదర్శనులపై లాటీచార్జీ జరిపినందుకు నిరసనగా సుమారు రెండువందల మంది ఢాకా విద్యార్థులు నగరవీధులలో నినాదాలు చేసుకొంటూ నేటి మధ్యాహ్నం ఊరేగింపు జరిపారు.

ఈ లాటీచార్జీ విషయాన్ని ప్రచురించని వార్తా పత్రికలను 'హాకర్లు' నుంచి లాక్కొన్ని విద్యార్థులు తగులపెట్టారు. రెండు వార్తా పత్రికల కార్యాలయాల ముందుకూడా ప్రదర్శనలు జరిపి పత్రికలను తగులపెట్టారు.

(పి టి ఐ.)

మానవ పరిణామ క్రమంలో మరో అధ్యాయం

—*—

రుమేనియా త్రవ్వకాలలో బైటపడినట్టు

బుఖారెస్టు, జూలై 18

రుమేనియా ప్రాంతంలో మానవ పరిణామ చరిత్ర - ఇటీవల యేళ్ళలో కనుగొన్న వాటిలో అతి ముఖ్యమైనదని రుమేనియా మానవ తత్వ పరిశోధనా కేంద్రం శాస్త్రజ్ఞులు ఇప్పుడు ఎరిశిలిస్తున్నారు. ఓల్టేనియా ప్రాంతంలోని బుగులెస్టు గ్రామంలో ఈ పరిశోధన సాగుతోంది. ఓల్టేనియా ప్రాంతీయ మ్యూజియంలో రుమేనియా పురావస్తు సంస్థ భూతత్వ విషయాల సంఘం, భూతత్వ భూగోళసంస్థ సహకారాలతో ఈ పరిశోధన జరుగుతోంది.

ఎలిబాయా గ్రామ పుస్పనూ అనేచోట పాగికోట శిథిలాలు కొన్ని ఇటీవల కనబడ్డాయి. అరులక్షల సంవత్సరాల క్రిందటి నాటి శిలిరం శిథిలాలున్నాయి. యూరపులో ఇంత పురాతన శిథిలాలు ఇదివరకెన్నడూ కనిపెట్టలేదు. వీటిలో అనేక రకాల జంతుజాలాల ఎముకలూ కోతుల ఎముకలతో తయారుచేసిన పరికరాలూ సాధనాలూ అనేకం ఉన్నాయి

నేషనలిస్ట్ దీవులకు ఎదురుగా చైనీస్ బలాల పెరుగుదల

పైపింగ్ ఫార్మోజా జూలై 18

కొమింటాంగ్ ఆధీనంలో ఉన్న క్విమాయ్ మట్సూ దీవులకు అభిముఖంగా ఫ్యూకిన్ తీరంవెంబడివున్న కమ్యూనిస్టు సైనా పదాతిబలాలసంఖ్య యిప్పుడు లక్షలకు పెరిగినదని కొమియాంగ్ అధికార వార్తా వ్రతిక "సెంట్రల్ డైలీన్యూస్" నేడు ప్రకటించింది

ఫ్యూకిన్ తీరంవెంబడి సైనికపరభలాల రవాణాకూడా తీవ్రమైనట్టు గూఢచారి వర్గాలద్వారా తెలుస్తున్నదని ఆ వ్రతిక ప్రకటించింది.

కమ్యూనిస్టులు సాకలను సమీకరించడం నేషనలిస్టు దీవులపై దాడి కేనని పెల్లడైన వక్షంలో కొమిటాంగ్ సైన్యాలు కమ్యూనిస్టు బలాలపై మొదటిదెబ్బ కొట్టగలవని క్విమాయ్‌లో ఉన్నతస్థాయి అధికారి చేశంలో ఎర్పాటిస్తున్నవత్రికా విలేకరులతో నిన్న చెప్పారు.

(రాయిటర్)

స్వర్గీయ రాయ్ స్మారక చిహ్నం

—*—

శిశువుల ఆస్పత్రి స్థాపన ప్రతిపాదనకు నెహ్రూ హర్షం

కలకత్తా జూలై 18

స్వర్గీయ బి సి రాయ్ స్మారక చిహ్నంగా ఒక శిశువుల ఆస్పత్రిని నెలకొల్పాలనే ప్రతిపాదన పట్ల ప్రధాని నెహ్రూ తన హర్షాన్ని తెలిపారు పశ్చిమ బెంగాల్ పి సి సి అధ్యక్షుడు శ్రీ అతుల్య ఘోష్‌కు ఆయన ఒక లేఖ వ్రాస్తూ స్వర్గీయ రాయ్ ఆదర్శాలకు అనుగుణ్యమైన ఒక స్మారక చిహ్నాన్ని నెలకొల్పడ ఎంతో ముదావహమైన విషయమని పేర్కొన్నారు

నమూనా ఆస్పత్రి

లండన్ జూలై 18

లండన్‌లోని గ్రీనిచ్‌లో దాదాపు 100 సంవత్సరాలుగా పని చేస్తున్న సెయింట్ ఆల్బీజ్ ఆస్పత్రి దేశంలో కంటా అత్యాధునిక మయింది అత్యాధునికమైన పరికరాలతో కూడి ఉండి కామన్నది ఆరోగ్య మంత్రిత్వశాఖవారు యీ ఆస్పత్రిని పునర్నిర్మాణం చేసి పథకాన్ని తయారుచేశారు దేశంలోని ఆస్పత్రుల పునర్నిర్మాణ కార్యక్రమానికి యిది మార్గదర్శకత్వం వహించగలదని భావించబడుతున్నది దీని పునర్నిర్మాణం కనీసం 7 సంవత్సరాలు పడుతుందని కనీసం 800 లక్షలు అవుతాయని అధికారులు తెలిపారు.

(నఫెస్)

చలన చిత్ర నిర్మాణానికి ఋణాలు

బొంబాయి జూలై 18

చలనచిత్ర ఆర్థికసహాయ సంస్థ లిమిటెడ్ డైరెక్టర్ల మండలి బొంబాయిలోని ఆకాశగంగ సంస్థ భాగస్వాములైన శ్రీయుతులు ఉమేశ్ రావు జాన్ సన్ దేవ్ లకు ఏవేలీ ఆఫ్ డిసిషన్ అనే హిందీ చిత్ర నిర్మాణానికి మూడులక్షలు ఎనైవేల రూపాయల అప్పు మంజూరు చేసిందని ఆ సంస్థ యీనాటి పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఈ చిత్రానికి శ్రీ జ్ఞాన్ సన్ దేవ్ దర్శకత్వం వహిస్తారు.

అందులో ఇంకా యీ వివరాలున్నాయి ఈ అప్పును వాయిదాలలో యిస్తారు. వడ్డీ సాలుకు ఈ శాతం ఈ మొత్తాన్ని త్వరితంగా తిరిగి చెల్లిస్తే యీ సంస్థ నియమావళిలో పేర్కొన్న ప్రకారం, వడ్డీలోకొంత భాగం మురరాయిస్తారు. ఆకాశగంగ సంస్థకూ, చలనచిత్ర ఆర్థికసహాయ సంస్థకూ మధ్యఅప్పు ఒప్పందంపై 1962 జూలై 5వ తేదీన సంతకాలు జరిగాయి.

మశూచి నిర్మూలన కార్యక్రమం

—:(O):—

సత్వరగతిని అమలు చేయాలని ముఖ్య మంత్రులకు ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ జూలై 18

మశూచి నిర్మూలన కార్యక్రమ ప్రాధాన్యాన్ని ఉద్ఘాటిస్తూ, సాధ్యమైనంత త్వరలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఈకార్యక్రమాన్ని అమలు చేయవలసిందిగా ప్రధాని నెహ్రూ ఇటీవల రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తూకోరారు

కార్యక్రమాన్ని అమలు చేసే విధానాన్ని తీసుకోవాలని కూడా ప్రధాని యందులో అన్నిశాఖల పూర్తి సహకారాలతో లేఖలలో పేర్కొన్నారు.

రునాయా సౌందర్య సాధనాలు

పనామా సౌందర్య సాధనాలు మీ అందాన్నింతను మరింత చేస్తాయి. పనామా సౌందర్య సాధనాలు—ఫేస్ పౌడర్, టాల్కం పౌడర్, ఫ్రేగన్ టాల్క్, షెప్రాన్ స్నో, పనామా పొమేడ్—యివన్నీ మిమ్మల్ని సౌందర్య జరిలో జంక మారిస్తాయి. పైగా చిరనిగలారే కేశలావణ్యానికి పనామా "బ్రిలియంటైన్" తంపె మరోసారదల లేనేలేదు!

ముగ్ధ మనోహరత్వానికి

పైజయంతీమాల
బనాసికి హవా చిత్రంలో

పనామా ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా బొంబాయి న్యూ ఢిల్లీ

అనాసిన్

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అలవేగముగా నివారించును. అనాసిన్, వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయములపలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబులు, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.
2. అనాసిన్ పరమల పోట్లను శమనపరచును. అనాసిన్ పరమల విగుపును చాలాగుణవంతంగా నద్దరించి మీకు సౌకర్యం [illegible] నిచ్చును.
3. అనాసిన్ నీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా సంభవించు నీరసమును పోగొట్టును.
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ సూత్రమందు క్వినైన్ చేర్చబడుటవల్ల అది జ్వరములను తగ్గించ దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా సిలు వేయబడిన వెల్లోఫేస్ ప్యాకెట్‌లో దొరుకును.

2 బిళ్ళలు
13 న.పై మాత్రమే

Registered User. GEOFFREY MANNERS & CO. LIMITED

విద్యుచ్ఛక్తిశాఖ బడ్జెట్ పద్దులు

[3వ పేజీ తరువాయి]

పథకం - కారణంగా గుంటూరు "విఫురు" నిర్మాణం మధ్యలోనే ఆపివేయాల్సి వచ్చింది. ఒరిస్సా ప్రభుత్వం వారు తమ ప్రాంతంలో హీరాకుడ్ నిర్మించడానికి పరిశీలన జరపడానికి యిటీవలనే అనుమతి యిచ్చారు. ప్రైలు రేసు జానులుపై పనులు పవరుస్టేషన భవనం. పోర్టు రోడ్డు భవనాలు మున్నగునవాటి కొరకు పనులు జరుగుచున్నాయి. "స్పిన్ క్రెడిట్" క్రింద ప్లాంటు యంత్రసామగ్రి కోసం ఆర్డరు యివ్వటం జరిగింది. ఈ కేంద్రంలో 1964-65లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడం ప్రారంభించడానికి తల పెట్టబడింది ఈ పథకం కోసం బడ్జెటులో రూ 1,42 96 000ల మొత్తం కేటాయించబడింది

కొత్త పథకాలు

శ్రీశైలం - నాగార్జున సాగర్ జల విద్యుచ్ఛక్తి పథకం

శ్రీశైలంలో ఒకటి నాగార్జున సాగర్ డాము దిగువ ప్రాంతంలో మరొకటి-రెండు విద్యుత్ కేంద్రాలలో భోయిరు కృష్ణ లెఫ్ట్ కెనాల్ పై సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తి గలిగియుండే రెండు జనరేటింగ్ యూనిట్లు నాగార్జున సాగర్ లోకు స్థాపించబడుతాయి. శ్రీశైలం జల విద్యుత్ పథకం అంతిమ విద్యుత్సామర్థ్య శక్తి 770 మెగావాట్లు కాగా, నాగార్జున సాగర్ పథకం శక్తి 400 మెగావాట్లు. ఈ పథకాన్ని ప్రారంభించడానికి యింకా ప్రణాళిక సంఘం వారు అనుమతి యివ్వాల్సి ఉంది.

రోడ్లు, కాల్వగట్టులు, భవనాలు నీటి సరఫరా మున్నగు ప్రాథమిక సివిలు వర్క్సు కొరకు 1962 - 63లో రు. 10,00,000ల నిధులు మొత్తం కేటాయించబడినవి. ఈ సంవత్సరంలో ఈ అదనంగా రు 55 లక్షల కేటాయింపడానికి నిశ్చయించబడి ది.

కొత్తగూడెం థర్మల్ విస్తరణ పథకం

పాల్వంచ రామగుండంలో నున్న 87 మెగావాట్లు కేంద్రాన్ని విస్తృత పరచ 60 మెగావాట్ల పెట్టు నెల్లప్పుడుకుంటి బాయిలర్ శక్తి చాలినంతగా లేనందువల్ల థర్మల్ సేషన్ శక్తి 28 మెగావాట్లుమాత్రమే ఉంది.) ఈ కార్యం నిమిత్తం రు 725 లక్షల అంచనాకు పరిపాలన మంజూరి అయింది. "సెంట్రల్ పవర్ పూల్" క్రింద డి యల్. ఎఫ్. నుంచి కేంద్ర జలవిద్యుత్ సంఘం వారు కొనుగోలు చేస్తున్న 14 సెట్లలో మండి ప్రాంతము తీసికోవడానికి ఏర్పాటు జరుగుతున్నాయి. ఆ సెటు 1965 వ సంవత్సరం మొదటి మూడు నెలల్లో పనిప్రారంభిస్తుందని ఆశించబడుతున్నది. 1962-63 సివిల్ వర్క్సు నిర్వహించబడుతాయి. వాటి కోసం బడ్జెట్టులో రు 26 68 000 ల మొత్తం కేటాయించబడింది. ఈ పథకం కోసం గలవోల్టార్లను నియమించే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది ఇ లేగాక మరో60 మెగావాట్లు సెట్టును స్థాపించడానికి కూడ ప్రతిపాదనలు రూపొందించబడాయి. అవి ప్రభుత్వం వారి పరిశీలనలో ఉన్నవి

కొత్తగూడెం థర్మల్ పథకం

ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తి గలిగి ఉండేరెండు సెట్లకు రు 1 239 63 లక్షల లతో స్థాపించే పథకం ఒకటి 1961 లో మంజూరైంది ఈ కథ శాన్ని అమలు పరచడానికి అంతర్జాతీయ బ్యాంకు నుండి ఆర్థిక సహాయం లభిస్తుందని ఆశింపబడుతున్నది ఇంగ్లాండులోని మెస్సర్స్ ఈస్ట్ బ్యాంకుఅండ్ పార్ట్నర్స్ వారని ఈ ప్రాజెక్టుకోసం సలహా దారుగా నియమించటం జరగింది 1962 జూలై ఆఖరు వరకు ప్లాంటు యంత్రం కోసం ప్రపంచమంతట నుండి టెండర్లు కోరబడతాయి. ఈ పథకానికి ఒక ప్రత్యేక వర్కిల్ ఏర్పాటుచేసి సివిల్ వర్క్సు ప్రారంభించటం జరిగింది ఈ సెట్టు 1965 ఆఖరుకు పనిచేయడం ప్రారంభిస్తాయని ఆశించబడుతున్నది 1962-63 లో భవనాలు నీటి సరఫరా మున్నగు పనులు వర్క్సు నిర్వహించ బడతాయి ఈ పథకంకోసం బడ్జెటులో రూ 70 40 000 ల మొత్తం కేటాయించబడింది. ఇదిగాక ఒక్కొక్కటి 60 మెగావాట శక్తి గలిగి వుండే మరి రెండు సెట్లను స్థాపించి కొత్తగూడెం థర్మల్ పథకపు స్థాపిత శక్తిని అధికం చేయటానికి ప్రతిపాదనలు రూపొందించబడినాయి.

బడ్జెటు సెషన్లు

గోదావరి పశ్చిమ ప్రధాన కాల్వలో 8 నుండి 14 అడుగుల హెడు లక్ష్యమయ్యే కొటిపేటవద్ద రూ 4 10 లక్షల వికరపు ఖర్చుతో ఒక్కొక్కటి 100 కిలోవాట్ల శక్తి గలిగివుండే మూడు సెట్లను స్థాపించే ఒక పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉంది ఆ సెటు సుమారుగా 1963 సవంబరు నాటికి పని ప్రారంభిస్తాయని పూర్తిచేయటం.

జంటనగరాల్లోని దొంగలజట్టు అరెస్టు

ఇరువురికి జైలు శిక్షలు

సికిందరాబాదు జూలై 18

జంటనగరాల్లో ఇండ్లలో కన్నాలూ దొంగతనాలూ జరుగుచున్న ఒక నిరుద్యోగుల గుంపును హైదరాబాదు నగర పోలీసు కమిషనరు కనుగొన్నారు

నలుగురి జట్టులోని యూసుఫ్ హుసెన్ షేక్ బురహాన్ అనే ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు తక్కిన యిద్దరు ఇంకా పరారీలో ఉన్నారు. నిందితుల నిర్దేశం మీద విలువగల నగలతోనూ, చీరలతోనూ అధిక భాగాన్ని పోలీసులు స్వాధీన పరుచుకొన్నారు

సికిందరాబాదు మార్కెట్ స్ట్రీట్ లోని సుబ్రహ్మణ్యమనే ఒక వర్తకుని నిందితులనుండి దొంగ వస్తువులు గ్రహించిన పేరానికి పోలీసులు అరెస్టుచేసి సికింద్రాబాదులో మొదటి తడవ అళ్ళర్యాన్ని కలిగించారు.

హైదరాబాదునగర నేరశాఖ సికింద్రాబాదు డివిజనల్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సహాయంతోనూ అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ వి సుబ్బారావు పర్యవేక్షణలోనూ ఈవిషయంలో దర్యాప్తు జరిపారు

సెంట్రల్ రైల్వేలోని గుమాస్తా మారేడుపల్లి నివాసిని శ్రీమతి వర్జీస్ ఇంటిలో కన్నపు దొంగతనం చేసిన నేరంపై షేక్ బుర్హాన్, యూసుఫ్ హుసెన్ అనేనిందితులకు సికింద్రాబాదు నగర ఐదవ మేజిస్ట్రేటు శ్రీ పి. రామకృష్ణ ఒక్కొక్క సంవత్సరం జైలు కఠిన శిక్షను విధించారు.

అదే మెజిస్ట్రేటు షేకుబుర్హాన్‌కు మారేడుపల్లిలోని ఒక వర్తక దంపతుల దుకాణంలో కన్నపు దొంగతనం చేసిన నేరానికి ఆరు నెలల కఠినశిక్షవిధించారు.

షేక్ బుర్హాన్ యూసుఫ్ హుసెన్ అనే నిందితులకు అలియాబాదులో ఒక చెరిగడియారాన్ని దొంగిలించినందుకు ఒక్కొక్క సంవత్సరం కఠిన శిక్షవేశారు. ఈ శిక్షలన్నీ ఒకే కాలంలో నిందితులనుభవిస్తారు. సికింద్రాబాదు ఐదవనగర మేజిస్ట్రేట్ కోర్టులో నిందితులపై మరో మూడు కేసులు విచారణలోనున్నవి.

తుపాకి లైసెన్సు జారీ చేసే పద్ధతి

అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్ జూలై 17

వరంగల్ జిల్లాలోని విసుమూరికి చెందిన శ్రీరాపాక రామచంద్రారెడ్డికి పోయిన ఎన్నో యేండ్ల నుండి తుపాకి లైసెన్సు కలదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో తెలిపారు.

శ్రీ ఎన్. యతిరాజు ప్రవేశపెట్టిన సభాధ్యక్షుడికి గొనివచ్చే తీర్మానానికి ముఖ్యమంత్రి జవాబిచ్చారు

వరంగల్ జిల్లా కలెక్టర్ ఇటీవలనే, వరంగల్ జిల్లాలో లైసెన్సు కలిగిన తుపాకుల ఉపయోగాన్ని పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీచేశారని ముఖ్యమంత్రి తెలిపారు, ఐతే కొంత కాలం తరువాత రెవిన్యూబోర్డు ఈవిషయంలో కల్పించుకొని అయుధాల చట్టపు 25 సెక్షను ప్రకారం, తమ ఆజ్ఞలో ఉన్నట్లు పాన్ని సవరించుడకై జిల్లా కలెక్టరును కోరింది.

ప్రభుత్వానికి విషయంతో సంబంధ మేమీ లేదని ముఖ్యమంత్రి అన్నారు

టాండన్ స్మారక చిహ్నంగా ఢిల్లీలో హిందీ భవన్,

రూ 25 లక్షల వ్యయంతో నెలకొల్పడానికి సన్నాహాలు

న్యూఢిల్లీ జులై 17

స్వర్గీయ పురుషోత్తమదాస్ టాండన్ స్మారక చిహ్నంగా పురుషోత్తమ హిందీ భవనాన్ని రు 25 లక్షలతో న్యూఢిల్లీలో నిర్మించనున్నట్లుగా ఢిల్లీ పరిషత్ లో హిందీ సాహిత్యసమ్మేళన కార్యదర్శి నేడిక్కడ వెల్లడించారు

టాండన్ మృతికి సంతాపం తెలిపేందుకై నేటి రాత్రి ఇక్కడ ఏర్పాటు యిన సమావేశంలో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పాల్గొనగోరారు దానికి ఉచిత రీతిని విశాఖ లివ్వాలని విజ్ఞప్తి చేశారు. పి టిఐ

నగరంలో టోర్నమెంట్స్

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో ఈ నెల 25 నుండి మండెన యువజన సమితి నిర్వహణ

స్వకీయ విలేఖరి

హైదరాబాద్ జూలై 19

మండెం యువజన సమితి వరుసగా గత సంవత్సరము వలె ఈయేడు కూడ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున వివిధ ఆటల పోటీలు జరుపుటకు నిశ్చయించుకుంది [illegible] నగరమంగ. వివిధ [illegible] ఉపయోగించుచున్న [illegible] నగర [illegible] జరిగే [illegible] సమితి కార్యదర్శి శ్రీ వల్లి నరహరి రావు తెలియజేస్తున్నారు.

భారతదేశంలో జింకుశుద్ధి కేంద్రం

పోలెండ్‌చే ఏర్పాటు

కొత్తఢిల్లీ జూలై 18

వార్సా ఆర్థిక సహకార కార్యక్రమాన్ననుసరించి భారతదేశంలో జింక్ స్మెల్టర్ అండ్ రిఫైనింగ్ ప్లాంట్ ను పోలండు స్థాపించడానికి సిద్ధపడగా దానికి భారత ప్రభుత్వం అంగీకారాన్ని తెలిపింది. దాని శక్తి యెంతవరకు ఉంటుంది అనేది యితర దేశాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన జింకు కాన్సెన్ ట్రేటు ఎంతవరకు లభిస్తాయి అనే దాన్ని బట్టి నిర్ణయించబడుతుంది శాస్త్రీయంగా యీ శక్తి స్థాయి 25000 నుంచి 50 000ల టన్నులదాకా ఉంటుందని తెలుస్తున్నారు. ఈ కాన్సెన్ ట్రేట్లను బర్మానుంచి దిగుమతి కాలిక్ ప్రాతిపదిక మీద దిగుమతి చేసుకునే అవకాశాన్ని వాణిజ్యమంత్రిత్వశాఖవారు పరిశీలిస్తున్నారు ఈ విషయంగా త్వరలోనే బర్మా ప్రభుత్వాన్ని అడగడం జరుగుతుంది అదేసమయంలో జింకు కాన్సెన్ ట్రేట్లను యివి విరివిగా లభించే దేశాలయిన ఆస్ట్రేలియా ఇరాన్, గ్రీసుల నుంచి కొనేందుకు ప్రయత్నాలు చేయ్య బడతాయి ఇటీవల జరిగిన అంతర్మంత్రిత్వ సమావేశంలో పారిశ్రామిక. యితర ప్రయోజనాలకు జింకు యొక్క విశేష అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని యీ కేంద్రాన్ని యేర్పాటుచేసేవిషయాన్ని చర్చించారు

[నఫెన్]

కాన్పూర్ ఇనిస్టిట్యూట్‌కు అమెరికా సహాయం

న్యూఢిల్లీ, జూలై 18

ప్రముఖ అమెరికన్ లైబ్రేరియన్ జార్జి రిచరు మెలూన్ కాన్పూరులోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో చేరేటందుకు ఇండియాకు వచ్చారు వర్క్యూయానివర్సిటి లైబ్రేరీల సర్క్యులేషన్ శాఖాధికారిగా అయన 12 ఏళ్ళ పాటు పనిచేశారు

ఇండియాలో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ (యు ఎస్ ఏ ఐ. డి) సంస్థ ఆధ్వర్యాన కాన్పూరు ఆన్ స్టిట్యూట్‌లో ప్రస్తుతం పనిచేసే నలుగురు అమెరికన్ నిపుణుల్లో శ్రీ మెలూన్ కూడా ఉన్నారు త్వరలో మరో నలుగురు అమెరికన్ నిపుణులు ఆ సాంకేతిక విద్యా సంస్థలో చేరతారు.

తొమ్మిది అమెరికన్ విశ్వ విద్యాలయాల సమాఖ్య కాలూకా విద్యా సేవా సంస్థలో అయన సభ్యులు. ఇండియాలో ఉన్న నాలుగు బృహత్ సాంకేతిక విద్యాసంస్థల్లో కాన్పూరులోని ఐ. ఐ టి ఒకటి. దీనికి ఆ సమాఖ్య సహాయం లభిస్తున్నది. దానిలో ఈ క్రింది విశ్వ విద్యాలయాలు ఉన్నవి మాసచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్‌టన్ యూనివర్సిటి కార్నెగి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వల్ డ్యూక్ యూనివర్సిటి ఓహైయో స్టేట్ యూనివర్సిటి యూనివర్సిటి ఆఫ్ మిషిగన్, కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. యూనివర్సిటి ఆఫ్ కాలిఫోర్నియా (బెర్కిలీ

1949లో శ్రీ మెలూన్ పిట్స్‌బర్గులోని డూకెన్ యూనివర్సిటి గ్రాడ్యుయేట్ అయారు మరు సంవత్సరం కార్నెగి ఇన్‌స్టిట్యూట్ లైబ్రరీ స్కూల్లో మాస్టర్స్ డిగ్రిపొందారు.

శ్రీ మెలూన్ పనిచేస్తున్న ఐ ఐ. టి. కి. అమెరికా 20 లక్షల డాలర్లకు పైగా విలువగల సహాయం పంపించింది అమెరికా పబ్లిక్ లో 480 క్రింద ఇండియాకు సరఫరా చేయబడిన వ్యవసాయి ఫలసాయాల అమ్మకం మూలంగా వచ్చిన ధనంలో సుమారు 45 లక్షల రూపాయలను కూడా అ సంస్థకు ఇచ్చారు. దానికి కేటాయింపబడిన మొత్తం అమెరికన్ సహాయం 1964 నాటి 45 లక్షల డాలర్లు [illegible] 30 లక్షల రూపాయలు అవుతుంది.

మద్రాసుకు సమీపంగా థెర్మల్ పవర్ స్టేషన్ స్థాపనకు ప్రతిపాదన

మద్రాసు జులై 18

మద్రాసు 19 నుండి పారిశ్రామిక వరానికి చెందినవ్యక్తులు బ్రిటిష్ మంత్రులతో కలిసి మద్రాసుకు సమీపాన గా థర్మల్ పవర్ [illegible] అలాంటి పాటిలో [illegible] దేశ లో [illegible] మొదటి దాన్ని స్థాపించాలని [illegible] పాల్గొంటారు [illegible] రు 60 000,000లు [illegible] తుంది అంచనా వేయబడి [illegible] 60 మెగావాట్ల శక్తి ఉత్పత్తి చేస్తుంది [illegible] అవసరాలకు ఉపయోగించగా మిగిలిన శక్తిని మద్రాసు స్టేట్ పవర్ గ్రిడ్‌కు అందజేసారు ఈ పారిశ్రామిక పనులలో శ్రీ [illegible] రామస్వామి [illegible] ఉన్నారు. [illegible] అనుమతి సంపాయించేందుకు వారు రాష్ట్ర పారిశ్రామిక మంత్రిని నిటి మొన్న కలుసుకొన్నారు. నఫెన

బ్రిటన్‌లోని గూర్ఖా సైనికుల పిల్లలకై ప్రాథమిక పాఠశాల

ఈనెల 24న లక్నో బ్యారిక్స్‌వద్ద ప్రారంభం

సాలిస్‌బరీ (ఇంగ్లండ్), జూలై 17

బ్రిటిష్ సైనిక దళంలో పనిచేస్తున్న గూర్ఖాల పిల్లలకై ఈ నెల 24 లక్నో బ్యారిక్స్‌వద్ద ప్రాథమిక పాఠశాలను నెలకొల్పుతున్నట్టు సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు (ఎ పి)

బెంగుళూరులో యూనివర్శిటీ ఏర్పాట్ల పరిశీలనకై సంఘం

మైసూరు ప్రభుత్వ నియామకం

బెంగుళూరు, జూలై 17

విశ్వ విద్యాలయాల నిరాశాల సంఘం నియమించిన ప్రత్యేక సంఘ సూచనను అనుసరించి బెంగుళూరు వర్క్ యూనివర్సిటీని నెలకొల్పే విషయంపై పరిశీలన జరిపే నిమిత్తం మైసూరు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది (యు యన్ ఐ.)

భూటాన్ పరిశ్రమల భారతదేశ సహాయం

గాంగ్‌టన్, జులై 18

భూటాన్‌వెట్లు బోట్లును తయారు చేసేకర్మాగారాన్ని స్థాపించడంలో భారతప్రభుత్వం సహాయంచేయనున్నది. ఈసహాయం సాంచీలో సిమెంటు కర్మాగారాన్ని స్థాపించడంలో భూటాన్ ప్రభుత్వానికి సాంకేతికంగానూ ఆర్థికంగానూ చేసేసహాయంతో పాటు చేయబడుతుంది! ఈలోగా భూటాన్ ప్రధానమంత్రి మిస్టర్ జగ్ మెడోర్జీ స్విడ్జర్ లాండ్. పశ్చిమ జర్మనీ స్పెడన్. అమెరికా సంయుక్త రాష్ట్రాలు జపాన్ మొదలైన ప్రముఖ పారిశ్రామిక దేశాల్లో పర్యటనచేసేందుకు వెళ్లాడు.

పత్రిక ప్రముఖులు శ్రీ బలభద్రవెంకటాజు షష్టిపూర్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి

రాజమండ్రి జూలై 18

ధర్మనిరత శ్రీ బలభద్ర వెంకటాజు షష్ట్యబ్ది పూర్త్యుత్సవములు మూడు రోజులు వైభవంగా వారి కుమారులచే నిర్వహింప బడినవి. ఈ సందర్భంలో మొన్న సాయంత్రము దేవతవారి భవనంలో పండిత జటావల్లభులవారు పోతంగారి అధ్యక్షతన అభినందన సభ కవి పండిత సమ్మేళనం జరిగింది పండిత రేమెళ్ళ సూర్య ప్రకాశశాస్త్రి సభను ప్రారంభిస్తూ సృష్ట్యుర్త్యుత్సవ ప్రాముఖ్యతను విపులీకరించారు

లక్ష్మీగణపతి శ్యాగరాజ సంగీతసభ ఉచిత ప్రమోతి వైద్యాలయం ఉమారామలింగనేశ్వరీదేవ స్థానం రామరావు చిత్ర కళాశాల గౌతమీజీవకారుణ్య సంఘం దక్షిణ భారత వైశ్య మహాసభ-ఆంధ్ర కళావేదిక శాఖవాడ మొదలగు 30-40 సంస్థలువారి ప్రాధాన్యతను వివరిస్తూ అభినందన పత్రాలు సమర్పించారు

శ్రీయుతులు మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి కవిశేఖర వేదుల వెంకటరావు చెళ్ళపిళ్ళ దుర్గేశ్వర శాస్త్రి ద్విపదేది సత్యకవి చెరుకుపల్లి జమదగ్నిశర్మ చిలుకూరి రామభద్ర శాస్త్రి అభ్యతికవులుఆశీర్వచనపద్యాలు రచించి చదివారు.

శ్రీయుతులు పిడవర్తి కృష్ణమూర్తి శాస్త్రి దేవత రామమోహనరావు శ్రీమాన్ వెంకటాచార్యు భమిడిపాటి రాధాకృష్ణ లంక నరసింహశాస్త్రి కొల్లి అనంత పద్మనాభశాస్త్రి పురాణ పంచా రామమూర్తి రంభ శంకరశాస్త్రి అంకరాజు శంకరరావు విద్వాన్ బతుల శామాడమ్మ ప్రభృతులు శ్రీ వెంకట్రరాజు పాండురంగాలయ ప్రతిష్ఠ గిరిమందిర నిర్మాణం పండితుల రచనల ముద్రణ మొదలగు కార్యాలకు చేసిన ఉదార సహాయమును ప్రశంసించారు.

శ్రీ బలభద్ర సూర్యనారాయణ వివిధ నగరాలనుంచి యీ సందర్భంలో వచ్చిన శుభ సందేశాల చదివారు

శ్రీ బలభద్ర వెంకట్రాజు తమ కాశీర్వచనముల నిచ్చిన కవి-పండితులనూ సటులను గాయకులనూ చాల ఉదారంగా శాలువలతో రొఖరూపంగానూ సత్కరించి కృతజ్ఞత తెల్పారు. పాండురంగాలయానికి 3 ఎకరాల భూమి దానం ప్రకటించారు. తులసి రామానుజ కూటంకు రు 300లు విరాళ మిచ్చారు

శ్రీ శ్రీ పాద అదిపట్టాభి వందన సమర్పణ చేశారు

మాక్మిలన్ పై అభినందన తీర్మానం

వచ్చేవారంలో కామన్సుసభ చర్చ

లండన్ జూలై 18

బ్రిటిష్ మంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు చేసిన ఫలితంగా కన్సర్వేటివ్ పార్టీలో సహితం బలం కోల్పోయిన మాక్మిలన్ ప్రభుత్వం అధికారంనుంచి వైదొలగాలని కోరుతూ ప్రతి పక్షమైన లేబర్ పార్టీ గత రాత్రిపార్లమెంటరీ అభినందన తీర్మానాన్ని రూపొందించింది

లేబర్ పార్టీ నాయకుడు హ్యూగేయట్ స్కిల్ కామన్స్ సభలోని మరి ఇతర ఐదుగురు ప్రముఖ నాయకులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు

మాక్మిలన్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని ఇక సమాత్రం చూరగొనలేదని అందువల్ల పార్లమెంటును రద్దుచేయాలని, తద్వారా సాధారణ ఎన్నికలు జరగడానికి నిలుకకుమందని ఈతీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానంపై కామన్స్ సభలో వచ్చే వారం చర్చజరగవచ్చునని తెలుస్తున్నది

మామూలుగాఅయితే మాక్మిలన్ మంత్రివర్గ కాలపరిమితి 1964 లో కాని పూర్తి కాదు

అభినందన తీర్మానాలను ఎదుర్కొన్నగల బలం 1959 నుంచీ మాక్మిలన్‌కు ఉన్నత కాని ఈసల్యాయం మాత్రం అనుకూలవాతావరణ

గత కొలదిరోజులలోనూ మంత్రులను బర్తరఫ్ చేసిన ఫలితంగా పెక్కుమంది కన్సర్వేటివ్ సభ్యులలోనే అసంతృప్తి జనించినటు తెలుస్తున్నది

మంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు చేయడం ప్రభుత్వం తన కర్తవ్యంలో నిర్వహణలో విఫలమైనట్టుగా అందువల్ల మాక్మిలన్ తనపదవికి రాజీనామా ఇవ్వాలని లేబర్ పార్టీ నాయకులు వాదించారు

ప్రజామోదం లభించని విధానాలను మాక్మిలన్ స్వయంగా అమలుజరిపి వాటికి బదులు మంత్రుల కాదుల్లను సభానాన్ కన్సర్వేటివ్ పార్టీలో అంటున్నారు

మాక్మిలన్ బలపరచవారే లేబర్ పార్టీ ప్రతిపాదించే అభినందన తీర్మానానికి ఓటు వేస్తారని భావిస్తున్నారు

మంత్రివర్గం మార్పుల అనంతరం ప్రధానమంత్రిగా కామన్స్ సభలో మాక్మిలన్ నిన్న ప్రవేశించగా కన్సర్వేటివ్ పక్షస్థులు ఉత్సాహంచూపనిపోవడం వారి అంతర్యాన్ని ప్రతిఫలింపజేసింది

మంత్రివర్గంలో తీవ్రమైన మార్పులు చేసిన కారణంగా మాక్మిలన్ నిన్న నిశిత విమర్శలకు గురయ్యారు.

నలుగురు క్యాబినెట్ హోదాగల వారితో సహా మన్న మరికొమ్మిది మంది మంత్రులను బర్తరఫ్ చేశారు. నిదాతో కూడ మొత్తము 16 మంది మంత్రులు బర్తరఫ్ అయ్యారు.

కామన్స్ సభలోని మాక్మిలన్‌ను బలపరచేవారుసైతం బ్రిటిష్ ప్రధానికి సదర్యలేగైకొన్నాడనిభావిస్తున్నారు

ఈ చర్యవల మాక్మిలన్ తనమనూనే [illegible] కొన్నాడని పెలిబిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ కన్సర్వేటివ్ సభ్యుడు లార్డ్ లాంచ్‌టన్ వ్యాఖ్యానించాడు

"గత ఆరేళ్ళుగా మాక్మిలన్ పై ఎంతో విశ్వాసాన్ని ఉంచాం. అటువంటి విశ్వాసాన్ని చూరగొన్న మాక్మిలన్ నేడు పితృదేవులుగా వ్యవహరించకుండా మాక్ నెర్ వలె వ్యవహరిస్తాడు

నేకు అత్యంత సన్నిహితులైనటువంటి వారి సహచర్యాన్ని వదలుకొంటే నాయకత్వంలో నేలోపండుండాలి"

ఈ పర్తరఫ్ కాండ అనంతరం ఇక మాక్మిలన్ నెనే వైదొలగ వలసినదిగా కోరడం జరగవచ్చని రాజకీయ వర్గాలలో భావిస్తున్నారు

మాక్మిలన్ పదవీకాలం తీరిపోయింది తన పూర్వ సహచరుల స్థానాలు పదవులు వాస్తవిక పరిస్థితిని మరుగు పరచలేవు అని లిబరల్ పార్టీ నాయకుడు జోగ్రిమాండు ప్రకటించారు

బ్రిటిష్ ప్రభుత్వం అసమర్థుల హస్తగతమైన దని [illegible] నిర్వీర్యపరచబడుతున్నదని తన పదవికి రాజీనామా ఇవ్వగలిగితే పోరు సంగ్రామాన్ని మాక్మిలన్ కు ఉండాలని ఆయన అన్నారు

[illegible] జరిగిన ప్రత్యేక [illegible] కన్సర్వేటివ్ [illegible] పక్షస్థులు [illegible] అనంతరం పదవి నుంచి [illegible] ప్రతిపక్ష పక్షశ్రేణులలో [illegible] ప్రకటించింది [ఎ పి.]

ఇరిగేషన్ శాఖపద్దులు

[3వ పేజీ తరువాయి]

ప్రారంభించిన ఈ శాఖ్యక్రింది 2 లక్షల ఎకరాల కొత్త ప్రాంతంలో పంట కాల్వల నిర్మాణం పూర్తి కావస్తున్నాయి. కొత్తగా 172 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించ బడినాయి మిగతా పనులు పూర్తిచేయడం కోసం ఈ సంవత్సరం డ్రెట్‌లో రు 38 లక్షల మొత్తం కేటాయించబడింది.

పరిశీలనలోని పథకాలు

ప్రణాళికలో చేర్చిన ఈ క్రింది మధ్యతరహా పథకాలు పరిశోధనలో లేదా మంజూరైన వివిధ దశల్లో ఉన్నాయి.

పరాహ రిజర్వాయరు స్వర్ణముఖి ఎడమకాల్వ వరదరాజ స్వామి గుల్లవాగు ప్రాజెక్టు. కోచేపల్లి వాళ్ళపులివెందల ప్రాజెక్టు కావలి కాల్వ పథకం. మంటపాండ్ల చెరువు అహోబిలం ప్రాజెక్టు చెయ్యేరు రిజర్వాయరు వైకుంఠపురం పంపింగు పథకం. ఆకేరు ప్రాజెక్టు పెద్దవాగు ప్రాజెక్టు కల్యాణి రిజర్వాయరు వట్టిగడ్డ ప్రాజెక్టు పంపా రిజర్వాయరు లంకా సాగర ప్రాజెక్టు ముద్దవాగు ప్రాజెక్టు గాజులదిన్నె ప్రాజెక్టు గండిపాలెం ప్రాజెక్టు కుళస్థలి ప్రాజెక్టు పనస నందివాడ ప్రాజెక్టు గుంటూరు ఛానెలు పథకం దగ్గుపాడ ముళ్ళవాగు ప్రాజెక్టు జేతంపూడి ప్రాజెక్టు సతకాల ప్రాజెక్టు బ్రాంచి కాలువ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కట్టడాలకు డిజైను చేయడంలో లేబొరేటరీ అమూల్యమైన కృషి చేసింది ఈ సంవత్సరం ఈ పథకంకోసం కేటాయించిన మొత్తం రూ. 6 లక్షలు.

చిన్నతరహా పరిశ్రమలు:-

చిన్నతరహా నీటిపారుదల కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యం ఈయబడింది. పబ్లిక్ వర్క్సుశాఖ క్రింద చిన్నతరహా నీటిపారుదల పథకాలకోసం రూ 1250 లక్షల మొత్తం కేటాయించ బడింది కేటాయింప బడిన యీ మొత్తం మూడో ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలకు పూర్వమే పూర్తిగా ఖర్చు చేయబడినట్టయితే ఆఖరు రెండు సంవత్సరాలలో అదనపు నిధులు కేటాయించబడుతాయని ఆశింపబడుతున్నది ఈ కార్యక్రమంలో క్రొత్త చిన్న తరహా వర్క్సు పనులు ఆనకట్టలు కాలవలు డ్రెయినేజి పనులు మరియు కట్టలు చేరి ఉన్నాయి మూడో ప్రణాళికాలంలో ఈ కార్యక్రమం క్రింద నీటిపారుదల క్రిందికి తేదలచిన భూమి విస్తీర్ణం 4 61 లక్షల ఎకరాలు ఈ చెందవ్యక్తానికి రూ 190 26 లక్షల మొత్తం కేటాయించ బడింది.

ఇప్పటికి సాధించిన ప్రగతి వేగాన్ని గానసాగించుటకు మరియు అనుకున్న లక్ష్యాలను సాధించుటకును ఈ సంవత్సరం చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమానికి అదనంగా రూ 100 లక్షల మొత్తం కావలసి ఉంటుంది సాధ్యమైనంత మేరకు అదనపు నిధులు సేకరించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ విషయమై కారత ప్రభుత్వం వారికి వ్రాయటం జరిగింది.

పథకాల పరిశీలన

పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించే పథకాలను క్రమంగా రూపొందించినందుకు మంజూరి లభించునట్లు చూసేటందుకు గాను ఆంధ్రప్రాంతాని కొకటి తెలంగాణా ప్రాంతాని కొకటి మొత్తం రెండు పరిశోధనా కేంద్రాలు పని చేస్తున్నాయి ఆంధ్రప్రాంతంలోని పూర్వపు జమీందారీ చెరువులను సమగ్రంగా పరిశీలించటం మరియు వాటి సాంకేతిక ప్రమాణాలకు తుదిరూప మివ్వటం త్వరితగతిగా జరిగేటందుకు అదనంగా మంజూరైన సిబ్బందితో పనిచేయించ బడుతున్నది.

సినిమా పరిశ్రమ పనివారికి వేజ్‌బోర్డు

ఎర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

కలకత్తా, జూలై 18

సినిమా కార్మికుల జీతాలు, అవసరాల ప్రాతిపదికపై నిర్ణయించే దృష్టితో పరిశ్రమ కొరకొక జాతీయ వేతనాల సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర కార్మిక మంత్రిని కోరారని బెంగాలీ సినిమా పరిశ్రమ ఉద్యోగుల యూనియన్ (బి.ఎం.పి ఇ.యు.) ఆధ్యక్షులు శ్రీ హిరాన్ ముఖర్జి ఎం. పి, పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

పది మంది కాని అంత కెక్కువ కార్మికులు కాని పనిచేసే సంస్థల్లో ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు సౌకర్యం కల్పించాలని బి. ఎం. పి ఇ. యు కోరింది.

ఈ కోర్కె న్యాయమైనదీ సాధారణమైనదీ ఇనందున దీన్ని తృణీకరించరనే శ్రీ ముఖర్జి ఆశించారు.

ఆగ్నేయాశియా దేశాలలోని వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మిక ప్రతినిధుల మహాసభను పోయిన సంవత్సరం బి ఎం పి ఇ.యు. ఏర్పాటు చేసింది.

సినీమాలూ థియేటర్లూ దుకాణాలూ వంటి వివిధ వర్తక వ్యాపార సంస్థల్ల

అధిక సహాయానికై వర్ధమాన దేశాల అభ్యర్థన: కైరో మహాసభ పరిసమాప్తి

కైరో, జులై 18

పారిశ్రామిక దేశాలు వర్ధమాన దేశాలకు ఇతోధిక సహాయం చేయాలని టారిఫ్‌లను ఆర్థిక విచక్షణను చూసే ఇతర నిర్బంధాలను రద్దు చేయాలని కోరడంతో 31 దేశాల మహాసభ నేడు సమాప్తమైనది

యూరప్ ఉమ్మడి మార్కెట్ పై పశ్చిమ రాజ్యాలపైన ఇటువంటి విమర్శలు లేకుండా చాలా జాగ్రత్తగా రూపొందించబడిన 69 అంశాలు కలతుది పర్యటనను ఆమోదించడంతో మహా సభ ముగిసినది [ఎ పి]

స్టాలర్‌షిప్ మంజూరులో ఆదాయం పరిమితి 150 కి హెచ్చింపు

హైదరాబాదు జులై 18

ఉపకార వేతనాలు ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి తల్లి తండ్రుల ఆదాయం వంద రూపాయలకు లోబడిన విద్యార్థులకే యింత వరకు పరిగణిస్తున్నారని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ సౌకర్యం నుకింత ఎక్కువచేసే ఉద్దేశ్యంతో తల్లి తండ్రుల ఆదాయం గరిష్ట పరిమితిని 150 రూపాయలకు పెంచుతూ యూనివర్సిటీ సిండికేటు యిటీవల తీర్మానించినదని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రారు పత్రికా ప్రకటన ద్వారా తెలియచేస్తున్నారు.

ఇదివరకటివలె విద్యార్థుల సంఖ్యలో పది శాతానికి ఉపకార వేతనాలు. మరొక పది శాతానికి ఆర్థిక సహాయం మంజూరు చేస్తారు. ఇది కాకుండా విద్యార్థి సహాయనిధి నుండి ఆర్థిక సౌకర్యం కూడా మంజూరు చేస్తారు.

తల్లి తండ్రుల ఆదాయం 150 రూపాయలకు లోబడిన విద్యార్థులు ఎనభై వైన పేర్కొన్న సౌకర్యాలలో ఏ ఒక్కటి లభించని పక్షంలో విద్యార్థుల సంఖ్యలో మరొక పది శాతం వరకు యూనివర్సిటీ వారు అర్థ రీత సౌకర్యం మంజూరు చేస్తారు. మొత్తం 80 శాతం విద్యార్థులకు ఏదో ఒక విధమైన సహాయం లభిస్తుంది.

భోపాల్‌లో వస్త్రుల వ్యతిరేక ప్రదర్శన

భోపాల్, జూలై 18

ప్రభుత్వం నూతన వస్త్రాల విధానం పట్ల నిరసనగా ప్రదర్శనలు జరుగుతున్నవారు నేడు ఉత్సాహ భవనాల ఆవరణలోకి చొరబడానికి ప్రయత్నించినందున పోలీసులు 35 మందిని అరెస్టు చేశారు. పోనుబారంనాడు ఇలాగే అరెస్టు అయినవారిలో ఒక శాసన సభ్యుడు కూడా ఉన్నారు. వారికి 15 రోజుల ఖైదుశిక్ష విధించబడినది [పి టి ఐ]

వైద్య విద్యార్థులకు క్రమశిక్షణావశ్యకత

యూనానీ కళాశాల సభలో

శ్రీ కె ఆర్ పట్టాభిరామ్ వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18

భవిష్యత్తులో ప్రజల ఆరోగ్యం జాగ్రత్తపడవలసిన వైద్య కళాశాల విద్యార్థుల క్రమశిక్షణ పాటించి యితరులకు మార్గదర్శకులు కావాలని "డక్కన్ క్రానికల్" మే వేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్ వేడిక్కడ యూనానీ వైద్యకళాశాల రెండవ రోజు ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు సభలో ప్రసంగిస్తూ చెప్పారు. క్రమశిక్షణావశ్యకతను నొక్కి చెబుతూ వైద్య విద్యార్థులు సమ్మెలు చేయడం పట్ల విచారం ప్రకటించారు శ్రీ పట్టాభిరామ్.

కొంత కాలం క్రితం మరొక వైద్య కళాశాల విద్యార్థులు జరిపిన ఆందోళనతో యూనానీ కళాశాల విద్యార్థులు సంబంధం పెట్టుకున్నారు. వేరే వైద్య విధానానికి చెందిన విద్యార్థులవల్ల యీ విధమైన పాడుభూతి ప్రకటన అనవసరం. మున్ముందు డాక్టర్లు కానున్న వైద్య విద్యార్థులు ఏవిషయంలో అయినా సరే తమ ఆసంతృప్తి ప్రకటించడానికి అట్టి చర్యలకు పూనుకోరాదని ఆయన ఉద్బోధించారు.

అల్లోపతి యూనాని విధానాలు పరస్పరం తెలుసుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి వైద్య, శస్త్ర చికిత్స విధానాలలో వస్తున్న పరిణామాలను విద్యార్థులు పరిశీలిస్తుండాలని శ్రీ పట్టాభిరామ్ సలహా యిచ్చారు.

యూనానీ కళాశాలలో 250 కుంచాలు కలిగియున్న ఆస్పత్రి నెలకొల్పాలన్న ధపే కమిటీ సిఫార్సు అమలుపరచనందుకు ఆయన విచారం ప్రకటించారు.

ఈ కాలేజీని యూనివర్సిటీకి అనుబంధం చేయాలని కాలేజ యిస్తున్న ప్రస్తావనను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని ఆయన చెప్పారు

కాలేజి ప్రిన్సిపాల్ హకీం యూసుఫ్ హుసేన్ ఖాన్ అతిథులకు స్వాగతం పలుకుతూ కళాశాల చరిత్రను సంగ్రహంగా వివరించారు

శ్రీ పట్టాభిరామ్ బహుమతులు వంచిపెట్టారు.

సాయంకాలం సమ్మేళనం జరిగింది

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి మరి 1.3 కోట్ల డాలర్ల రుణం

న్యూఢిల్లీ జూలై 18

మహాలనోబిస్ పూర్వాలోయ ప్రాంతాలకు అవసరమయ్యే విశేష మార్పాన్ని సమకూర్చడానికిగాను అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 180 లక్షల డాలర్ల రుణాన్ని మంజూరు చేసినది

తూరుపుపై పడ్డి ఉండదు 50 సంవత్సరాలలో తీర్చవచ్చు 1978 ఆనవరి నుంచి చెల్లింపు బాయితాలు ప్రారంభమవుతాయి. సంస్థ వరిపాలనా వ్యయానికిగాను 3/4 శాతం సర్చార్జి మొత్తం విధిస్తారు యు ఎన్ ఐ

'మనోరమ' కు మరమ్మతులు

హైదరాబాదు జూలై 19

అగ్గిరోడ్ "మనోరమ" మరమ్మతుల కొరకు నిన్న వర్కుషాపు పంపారు మూడు వారాలపాటు అది వర్కుషాపులో ఉంటుంది. ఈ మూడు వారాలలోనూ సమాచార పౌర సంబంధముల శాఖ వాగార్థుతిసాగర్ కు నగరంలో నిదర్శనీయమైన స్థలాల సందర్శనకై ఏర్పాటు చేసే పర్యటనలకు డిలక్స్ బస్సు నడుస్తుంది యాత్రికులకు కలిగిన యీ అసౌకర్యాన్ని విచారిస్తున్నామని ప్రభుత్వ ప్రకటన తెలియ జేస్తున్నది.

సరిహద్దు ప్రాంతాలలో సరుకుల దొంగ రవాణా నిరోధన

హైదరాబాదు జూలై 18

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో సరుకుల దొంగ రవాణాను అరికట్టేందుకై ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాల్లో నియమించబడిన సిబ్బంది, 1962 జూలై మొదటి తేదీ లగాయతు మరో మూడు నెలలపాటు అంటే 1962 సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆయా ఉద్యోగాలలో కొనసాగడానికి ప్రభుత్వం మంజూరి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ నుంచి బొంబాయి వంటి దక్షిణం మండలం వెబులపై ప్రదేశాలకు వచ్చే సరుకులు యిక్కడ నిలుపుదొంగ చాటుగా చేరవేయడాన్ని నిరోధించేనిమిత్తం యీ సిబ్బందిని నియమించడం జరిగింది

నదీ బోర్డుల ఏర్పాటును వాయిదా వేయాలని మైసూర్ అభ్యర్థన

బెంగుళూరు, జూలై 18

వివిధ రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపిణీ సమస్య న్యాయంగా పరిష్కారమయ్యే వరకు నదీ బోర్డుల స్థాపనను వాయిదా వేయాలని మైసూర్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు అసెంబ్లీలో చెల్లడించారు. యు ఎన్.ఐ.

అడిక్‌మెట్‌లో హిందీ ఆర్ట్స్ కళాశాల భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి ఈనెల 17వ తేదీన శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

తెలుగు పాకెట్ డిక్షనరీ

సిద్ధపరచడానికి సాహిత్య అకాడమీకి రాష్ట్రప్రభుత్వ గ్రాంటు

ఆంధ్రభూమి ప్రతినిధి,

హైదరాబాద్, జూలై 18

ఆక్స్‌ఫర్డ్ పాకెట్ ఇంగ్లీషు డిక్షనరీ పైజులో తెలుగు డిక్షనరీని సిద్ధంచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి 12,000 రూపాయల గ్రాంటు నిచ్చిందని విద్యా మంత్రి శ్రీ పి.వి.జి. రాజునేడు అసెంబ్లీలో ప్రకటించారు.

తెలుగులో సమగ్రమైన బృహత్కోశాన్ని సిద్ధపరచడంతో సహా తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడే ఎన్నో ఇతర పథకాలు సాహిత్య అకాడమీ ముందు ఉన్నాయని శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు జవాబు చెపుతూ తెలిపారు విద్యామంత్రి.

ప్రాంతీయ భాషల పరిపుష్టి వరచడానికి కేంద్రం సహాయం చేసున్న ఇతర పథకాలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. తెలుగు పాకెట్ డిక్షనరీని ఎవరెవరు తయారు చేస్తున్నారని శ్రీ అయ్యపు రెడ్డి (కాంగ్రెస్) ప్రశ్నించగా అకాడమీలో సారస్వత రంగంలో పేరు మోసిన విద్వద్వర్యులు పథ్యులుగా వున్నారని దానికి శ్రీ తెలజవాడ గోపాలరెడ్డి అధ్యక్షులుగా వున్నారని అది పర్యవస్వతంత్రమైన సంస్థఅని విద్యా మంత్రి తెలిపారు కొత్త తెలుగు పాకెట్ డిక్షనరీని సిద్ధంచేసే బాధ్యత ఆ సంస్థకు అప్పగించడమైంది. అయితే తెలుగులో పారిభాషిక పదజాలాన్ని సిద్ధం చేయడానికి విద్యాశాఖ డైరెక్టరుతో సంప్రదించి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని కూడా ఆయన తెలిపారు.

కొత్తగూడెంలో లోకార్బనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు

—:(ర):—

దుక్క ఇనుము కర్మాగారం నిర్మాణానికి ప్రభుత్వ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు, జూలై 18

కొత్తగూడెంలో "లోకార్బనైజేషన్ ప్లాంట్" నిర్మాణం విషయమై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి శీఘ్రంగా ఆలోచిస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నా సమయంలో తెలియ జేశారు

లోకార్బనైజేషన్ ప్లాంట్ నిర్మాణానికి లైసెన్సు కోరుతూ దరఖాస్తు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దరఖాస్తును పరిశీలించి లైసెన్సు ఇవ్వాలిందిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది ఇప్పుడా దరఖాస్తు కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందన్నారు ముఖ్యమంత్రి.

ప్లాంటును ప్రభుత్వ రంగంలో ప్రారంభించే విషయమైన తన అనమ్మతిని తెలియ జేసిందని కూడా ఆయన తెలియ జేశారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఇంకొందరు వేసిన మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబు చెపుతూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు—

"ఈ ప్రణాళిక సాంకేతిక సాధ్యత కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు. విషయమై ఎలాంటి అనుమానమూ లేదు లోకార్బనైజేషన్ ప్లాంటును సింగరేణి కాలరీస్ కంపెనీయే ప్రారంభించాలని ముందు సంకల్పించడం జరిగింది కాని అందుకు మూడు కోట్ల రూ. ల పెట్టుబడి కావలసి వుండటం వల్ల ఆ ఆలోచనను విరమించు కోవటం జరిగింది

ముందు నిర్మాణం చేయాలనుకొంటున్నందుకూ ఇనుము కర్మాగారముతో సహా దీన్ని కూడా కలపి ప్రారంభించడం ఉపయోగకరమవుతుందనే ఉద్దేశంతో ఈ విషయాన్ని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ పరిశీలిస్తున్నది."

శ్రీ రాజగోపాలనాయుడు (స్వతంత్ర) అడిగిన ప్రశ్నకు జవాబు చెపుతూ మొత్తం ఆంధ్రప్రదేశ్ సాంకేతిక ఆర్థిక సర్వే పూర్తి చేయబడుతుందని 700 పేజీలు సర్వే రిపోర్టు అచ్చువుందని అన్నారు

చిన్నతరహా పరిశ్రమలకోసం భూదానిగ నగరంలో వందూలాల్ బారా దరీలోనూ సనత్‌నగర్ లోనూ రెండు పారిశ్రామిక ప్రాంతాలనేర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడమైందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

నిరాయుధీకరణచర్చలు:

బ్రిటిష్ పథకానికి రష్యా నిరాకరణ

జెనీవా జులై 18

అణ్వస్త్రనిషేధ సమస్యలో క్లిష్టమైన విషయాలను పరిష్కరించడానికి 17 రాజ్యాల నిరాయుధీకరణ సభకు బ్రిటన్ నిన్న సమర్పించిన కార్యాచరణ ప్రణాళికను రష్యా నేడు ఇంచుమించు తోసివేసినంత పని చేసినది.

అమెరికా ప్రతినిధి సహాధ్యక్షుడుతో కలిసి బ్రిటన్ ప్రణాళికను పరిశీలించడానికి తాము సిద్ధమేనని అంటూనే సోవియట్ ప్రతినిధి వాలెంటిన్ జోరిన్ నిరాయుధీకరణ చర్చలు ఇక మీదట కూడా పూర్వం వలెనే రష్యా అమెరికాల పోటి ప్రతి పాదనల ఆధారంగా జరగాలని అన్నారు.

ఆంటే బ్రిటిష్ ప్రతిపాదనను త్రోసివేసినట్టేనని పశ్చిమ రాజ్యాల వారు అంటున్నారు సోవియట్ ప్రతినిధి ప్రకటనల పట్ల పశ్చిమ రాజ్యాల వారు అసంతృప్తిని ప్రకటించారు. (ఎ.పి.)

భద్రాచలం విద్యార్థుల యిబ్బందులు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

భద్రాచలం జూలై 18

భద్రాచలం ఏజన్సీ ప్రాంతానికి చెందిన అభ్యర్థులు తేసిన ట్రైనింగ్ కొరకు పెట్టుకొన్న దరఖాస్తులను వారు ఖమ్మం జిల్లాకు చెందిన వారని తూర్పు గోదావరిజిల్లాలోను ముల్కీలు కారని ఖమ్మం జిల్లాలోను తొసివుచ్చినట్టు తెలుస్తున్నది.

భద్రాచలం సబ్‌డివిజను పూర్వం తూర్పు గోదావరి జిల్లాలో ఉండేది దానిని యిటీవల ఖమ్మం జిల్లాతో కలిపిన విషయం పాఠకులకు విదితమే. దీని వల్ల యిచ్చట ప్రజలు రెండు విధాలా నష్టపడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు చాలా నష్టం కలుగుతున్నది.

ఇటీవల జరిగిన ట్రైనింగ్ సెలక్షన్ సందర్భంలో స్థానిక అభ్యర్థులకు చాలా అన్యాయం జరిగింది. ఇంట్రవ్యూకు హాజరైన వారిలో ఉభయ గోదావరులకు చెందిన వారిని ఎక్కువ మందిని ఎన్నుకొని యిచ్చట వారిని తోసివుచ్చినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ లేని భద్రాచలం ఆసుపత్రి

(ఆంధ్రభూమి ప్రతినిధి

భద్రాచలం జూలై 18

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేని కారణంగా వందలాది రోగులకు పరియెన వైద్య సహాయం కాని మందులు కాని లభించడంలేదు. బాధపడుతూ ఆసుపత్రికివచ్చిన రోగులు నిరాశతో తిరిగి వెళ్ళిపోతున్నారు.

ఇచ్చటఉన్న యిద్దరు డాక్టర్లు బదలీ అయినారు కాని క్రొత్తవారుమాత్రం రాలేదు స్థానిక ఆసుపత్రిలో ఆరుగురు డాక్టర్లకు స్థానం వున్నప్పటికీ ప్రభుత్వం యిద్దరిని అయినా నియమించనందుకు ప్రజలు నిరాశచెందుతున్నారు.

భద్రాచలం డివిజనులో మరి రెండు పోట్లకూడా యిదేవిధమైన పరిస్థితి అనుభవంలోవుంది.

ప్రభుత్వానికి విశేషాధికారాలు సంక్రమించిన కారణం

శ్రీ తెన్నేటి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాదు జూలై 18

పరిశ్రమ విషయానికి ప్రజలు ప్రభుత్వంపై ఆధారపడడమే ప్రభుత్వానికి నేడు విశేషాధికారాలు ఏర్పడడానికి కారణమని శాసన సభ్యుడు ప్రజాపార్టీ అధ్యక్షుడు అయిన శ్రీ తెన్నేటి విశ్వనాథం వేడిక్కడ రోటరీ క్లబ్ సమావేశంలో పేర్కొన్నారు 'సంక్షేమరాజ్య స్వరూపం' అనే అంశంపై శ్రీ విశ్వనాథం మద్రాస్‌లో ఉపన్యసించారు.

రోటరీక్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. కె శారాపోర్ శ్రీ విశ్వనాథం గారికి స్వాగతం చెప్పి. ఆయనను అతిథులకు పరిచయం చేశారు రొటేరియన్ కె డి. ఇటాలియా వందన సమర్పణ చేశారు.

నిజామాబాదు జిల్లా హిందీ ప్రచార సమితి ఎన్నికలు

నిజామాబాదు, జూలై 18

నిజామాబాదుజిల్లా హిందీ ప్రచార సమితి గత ఆదివారంనాడు శ్రీ రుక్మారెడ్డి అధ్యక్షతన జరిపిన సమావేశంలో కార్యవర్గానికి యీ కిందివారు ఎన్నికైనట్టు సమితి మంత్రి శ్రీ ముక్కా చంద్రశేఖరగుప్త తెలియజేస్తున్నారు.

శ్రీయుతులు రామచంద్రసింహ అధ్యక్షుడు, రుక్మారెడ్డి (ఉపాధ్యక్షుడు ముక్కా చంద్రశేఖరగుప్త (మంత్రి జ్ఞానోబారావు (సంయుక్త మంత్రి, గజరాజు (ప్రచారక్), యస్. ఆర్. జోషి (ప్రచారక్). ముక్కా చంద్రశేఖరగుప్త (స్థాయీ సమితి ప్రతినిధి)

హామర్ షెల్డ్ మృతిపై కారోనర్ కోర్టు తీర్పు

ఎడిలాలా జులై 18

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్ విమానం కూలిపోయి ఆయన మరణించడం కేవలం ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని కారోనర్ కోర్టు నిర్ణయించినది ఇంచుమించు పూర్తిగా ఖాళీగా ఉన్న కోర్టులో కారోనర్ తమ తీర్పును వినిపించారు. ఈ విచారణలో ఒకే ఒక సాక్షి పాల్గొన్నాడు. ఐక్యరాజ్య సమితి దర్యాప్తు కమీషన్ నివేదిక తన కివ్వబడలేదని ఆ సాక్షి [పోలీసు అధికారి] అన్నాడు

రాయిటర్

సరిహద్దులో కొన్ని ప్రాంతాల స్వాధీనానికి పెనగులాట

—:(ర):—

గాల్వాన్‌లోయ సంఘటనలపై శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్య

చండీగఢ్ జులై 18

లడాక్ సరిహద్దుపై సంఘటన గురించి ప్రస్తావిస్తూ రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణమీనన్ ఆ ప్రాంతంలోని భాగాలను భౌతికంగా స్వాధీనంలో ఉంచుకొనటానికి ఇండియా చైనాల మధ్య పెనగులాట జరుగుతున్నదని నేడు అన్నారు.

భౌగోళికంగా ఆ ప్రాంతంలో చైనీయులది పైచేయిగా ఉన్నదని ఆయన అన్నారు.

పంజాబ్ సచివాలయభవనంలో ప్రభుత్వ సిబ్బంది సమావేశంలో జాతీయ సమైక్యతనుగురించి మాట్లాడుతూ మీనన్ పైవిధంగా అన్నారు.

మన సైనికులకు లోబడి అక్కడ లడాక్‌లో మనంకూడా రక్షణ సౌకర్యాలు నిర్మిస్తున్నామని చైనీయుల అక్రమ ప్రవేశాలను రోజురోజుకీ బాగా అదుపులో పెట్టగలుగుతున్నామని ఆయన అన్నారు

లడాక్ ప్రాంతంలో సరిహద్దు రక్షణ వ్యవస్థను దృఢతరంచేయటం జరుగుతున్నది.

నేఫా సరిహద్దు ప్రాంతాన్ని గురించి చెబుతూ మీనన్ అక్కడ ఇప్పుడు చైనా ఆక్రమణలోఉన్న ప్రాంతాలేవీ లేవన్నారు. చైనీయులు కొంత కాలం క్రితం లాంగూను ఆక్రమించారు. కాని తర్వాత ఎదిలేళ్ళు దురాక్రమణను నివారించడానికి మనం అన్ని జాగ్రత్తలు వహించాం [పి టి ఐ]

అదనపు నీటి వినియోగానికి ఇప్పుడే అనుమతించాలి

మద్రాసు అభ్యర్థన

మద్రాసు జూలై 18

పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర కేరళలలో ఆ రాష్ట్రాల్లో పూర్తి అవసరాలు తీరిన తర్వాత అదనంగా ఉండి వ్యర్థంగా సముద్రంలో కలిసిపోయే నీరును వినియోగించుకోడానికి మద్రాసుకు ఇప్పటినుండే అనుమతి నివ్వాలని అసెంబ్లీలో వర్క్స్ మంత్రి శ్రీ వి. రామయ్య కోరారు

ఆ ఉభయ రాష్ట్రాలు తమ ఇరిగేషన్ పథకాలన్నీ పూర్తి దశకురావేవరకు 30-40 సంవత్సరాల పాటు మద్రాసు లేచి ఉండవలసిన పనిలేదని ఆయన అన్నారు.

తమ శాఖ బడ్జెట్ పద్దులపై చర్చకు సమాధాన మిస్తున్న సమయంలో శ్రీ రామయ్య అలా అన్నారు. పి టి ఐ.

గుంటూరు జిల్లాలో నీరాచక్కెర పాంటు నిర్మాణం

హైదరాబాదు, జూలై 18

నీరాతో చక్కెర తయారు చేసే ప్లాంటు నొకదానిని 15 లక్షల రూపాల వ్యయంతో గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టు చిన్నతంతో పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ యస్. యస్. లక్ష్మీనరసయ్య నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు

ఒకటమ్మ దక్కెర ఉత్పత్తిచేసే ఈ ప్లాంటు పని చురుకుగా సాగుతున్నదని దాదాపు ఏమూడు నాలుగు మాసాల లోపుగానే నిర్మాణం పూర్తి కాగలదని ఆయన తెలియ జేశారు. వీలైనంతోటల్లా గీత కార్మికులకు చక్కెర ప్లాంటులో ఉద్యోగాలు కల్పించడం జరిగిందని కూడా ఆయన తెలిపారు

యస్. సి సి ప్రతిభగల వారికి బి ఇ కోర్సులో సీటు

నేషనల్ కేడెట్ కోర్స్‌లో ప్రత్యేక ప్రతిభను సాధించిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో అయిదు శాతం సీట్లు రిజర్వు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఒక ప్రశ్నకు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

ఈ సౌకర్యం బాలబాలికల కిరువురికీ వర్తిస్తుందని కూడా ఆయన తెలియజేశారు. (పి.టి.ఐ.)

అల్కో డీసెల్ విద్యుచ్ఛక్తి రైలు ఇంజన్లు

బొంబాయి జూలై 18

కేంద్రానికి లేఖ్యా వాడకం కోసం కేటాయించిన 40 బ్రాడ్‌గేజి డీసెల్ విద్యుచ్ఛక్తి రైలు ఇంజన్లలో రెండు ఇంజన్లు న్యూయార్కు నుంచి యీ వేళ బొంబాయి రేవు చేరాయి. ఈ ఇంజన్లు 2600 హార్సు పవర్లు కలిగి మార్గం బాగా వాలుగావున్న కోట రైల్వేమార్గం అదుపులో వుంచడానికి వీలైన బ్రేకింగు పరికరాలు కల్గివున్నాయి.

మద్రాస్ జులై 18

కేంద్ర గనుల మంత్రి శ్రీ కె డి. మాలవీయ నేడిక్కడికివచ్చి వెళ్లారు. యు.ఎన్.ఐ

రామకృష్ణరావు నివేదికపై నేడే నిర్ణయం సంభవం

న్యూఢిల్లీ జులై 18

మధ్య ప్రదేశ్‌లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వారుల పార్టీ వ్యతిరేక చర్యలపై శ్రీ బూర్గుల రామకృష్ణరావు సమర్పించిన నివేదికపై సత్వర సత్ఫలితాలు కలిగించే వ్యవహారాల ఉపసంఘం రేపు తుదినిర్ణయాన్ని తీసుకోవగలదని ఆశిస్తున్నారు. (పి.టి.ఐ.)

రాష్ట్రపతి నిలయం వార్తలు

హైదరాబాదు జూలై 18

రాష్ట్రపతిని ఈ వేళ మధ్యాహ్నం డాక్టర్ తెలజవాడ గోపాలరెడ్డి విజిటర్ జాన్ ఎ సుభాన్, శ్రీ టి. బహ్మయ్య శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీ మతి సీతారామహాలక్ష్మమ్మ శ్రీ ఎ సీతారామారావు శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి గారలు రాష్ట్రపతి నిలయంలో కలుసుకొన్నారు.

ఈ వేళ సాయంత్రం రాష్ట్రపతి ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు.

వేంకటేశ్వర యూనివర్సిటీలో ఈవేళ నియమాలు

(స్వకీయ విలేఖరి)

తిరుపతి జూలై 18

విద్యా సంవత్సర మధ్యంలో ఒక యూనివర్సిటీ నుండి మరో యూనివర్సిటీకి బదిలీ అవ ప్రభుత్వోద్యోగుల పట్ల భద్రతా యిచ్చాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సిండికేటు యూనివర్సిటీ డిగ్రీకోర్సులలో ప్రవేశానికి యూనివర్సిటి నియమావళి ప్రకారం ఇతర విధంగా అర్హులైయుండి పట్టభద్ర విద్యార్థులకు యూనివర్సిటీలో చేరడానికి గడువు నీయవచ్చునని సిఫారసు చేసింది.

ప్రభుత్వోద్యోగుల పిల్లలకు ఉపయోగించి సందర్భాల్లో ప్రవేశమియ వచ్చునని కమిటీ సిఫారసు చేస్తుంది. విద్యార్థులు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సమంగా ఉన్న డిగ్రీకోర్సుల్లో ద్వితీయ సంవత్సరాలు చదువుతూ ఉండాలి. వారు పూర్వం చదివిన యూనివర్సిటీలోని పట్టభద్రులను మరుకుండా ఉండాలి. ఆ యూనివర్సిటీలో తీసికొన్న విషయాలు నిజంగా అర్థం బోధింపబడి యుండాలి మొత్తంమీద కాలంలో 75% హాజరీ కలిగి తీరాలి. యూనివర్సిటీ మార్పిడికి ఆ యూనివర్సిటీ నుండి అనుమతి పొందియుండాలి

ఈ సిఫార్సులను సిండికేటు ఆమోదిస్తూ. ప్రతి సంవత్సరం ఈ రకానికి చెందిన ప్రవేశాలకు జులై 31వ తేదీ తుది తేదీగా ఉండాలన తీర్మానించింది.

విశ్వవిద్యాలయ విద్య స్థాయీ సంఘం నియామకం

న్యూఢిల్లీ జులై 18

విద్యా వ్యవహారాల కేంద్ర సలహా సంస్థ తాలూకు విశ్వవిద్యాలయ విద్యా స్థాయీ సంఘం సభ్యుల పేర్లను భారత ప్రభుత్వం యి రాత్ర ప్రకటించింది. ఇందులో 12 మంది వుంటారు. డాక్టర్ సి. వి. రామస్వామి అయ్యర్ అధ్యక్షులు. ఇతర సభ్యులు ప్రొఫెసర్ ఎస్. ఎస్. భోస్. పండిట్ హెచ్. యస్. కుంజ్రూ. శ్రీ సుస్తికుమార్ చటర్జీ. డాక్టర్ ఎ. ఆర్. వాడియా. డాక్టర్ డి ఆర్. గాడిల్. ప్రొఫెసర్ యం. ముజిబ్ డాక్టర్ విజిమ్ శరభాయ్. డాక్టర్ పి కె కెల్కర్. ప్రొఫెసర్ యస్. యస్. శ్రీమతి మురియల్ పాషి (కార్యదర్శి).

ఈ సంఘం తొలి సమావేశం ఈ నెల 26న యిక్కడ జరుగుతుంది విశ్వవిద్యాలయ విద్యారంగంలో ప్రస్తుత స్థితిగతులను సమీక్షించి లోగడ నిపుణుల అమలును పరిశీలించి. ఉత్పన్నమైన కొత్త సమస్యలను పరిశీలించడం. మారుతున్న అవసరాల దృష్ట్యా విశ్వవిద్యాలయ విద్య ఆశయాలను లక్ష్యాలను రూపొందించడం విశ్వవిద్యాలయ విద్యావృద్ధి కవసరమైన చర్యలు. ప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించడం ఈ సంఘం విధులు.

రేవెన్యూమంత్రి పర్యటన రద్దు

హైదరాబాదు, జూలై 18

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి సంగారెడ్డి, తెర్పోలు గ్రామాలకు వెళ్లవలసి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ప్రకటించిన కార్యక్రమాల ప్రకారం యీనెల 20వ తేదీన పై ప్రదేశాలకు వెళ్ల వలసిఉంది.

వినిమయ ధరల సూచీ సంఖ్యలు

హైదరాబాదు జూలై 18

కార్మిక తరగతులకు సంబంధించిన వినిమయధరల సూచిక 1962 జూన్ నెలలో హైదరాబాదు నగరంలో అంతకితం నెలకంటె మూడు పాయింట్లు పెరుగుదలతో 217 పాయింట్లను సూచించింది అదేప్రకారం వరంగల్ నిజామాబాద్ కేంద్రాలలో వరుసగా ఒక పాయింటు రెండు పాయింట్ల పెరుగుదలతో 236 237 పాయింట్లను సూచించాయి!

రాష్ట్రపతి నిలయం వార్తలు

హైదరాబాదు జూలై 18

రాష్ట్రపతిని ఈ వేళ మధ్యాహ్నం డాక్టర్ తెలజవాడ గోపాలరెడ్డి విజిటర్ జాన్ ఎ సుభాన్, శ్రీ టి. బహ్మయ్య శ్రీ కె. విజయభాస్కరరెడ్డి శ్రీ మతి సీతారామహాలక్ష్మమ్మ శ్రీ ఎ సీతారామారావు శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి గారలు రాష్ట్రపతి నిలయంలో కలుసుకొన్నారు.

ఈ వేళ సాయంత్రం రాష్ట్రపతి ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు.

సదరన్ రీజియన్ మిలిటరీ సర్వీస్ ఉద్యోగుల సంఘపు ఎన్నికలు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 18

సదరన్ రీజియన్ సర్వీస్ ఉద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశంలో శ్రీ ఇ.గోవిందరాజులు అధ్యక్షులుగాను శ్రీ ఎల్ ఎస్. జోసెఫ్ కోశాధికారిగాను మరో ఆరుగురు సభ్యులు కార్యవర్గానికిన్ని ఎన్నికైనారు.

సమైక్య సంస్కృతికి కేంద్రంగా హైదరాబాద్

ఎగ్జిబిషన్ కప్ సన్మానసభలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగం

హైదరాబాదు, జూలై 18

రాష్ట్రపతి ప్రధాని నిరంతరం నొక్కి వక్కాణిస్తున్న భావావేశ సమైక్యత ఈనాటి ప్రధానావశ్యకత అని కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీ తెలజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ ఎగ్జిబిషన్ సొసైటీ చేసిన సత్కారానికి సమాధానంచెప్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

దేశంలోగల కులాలు భాషలు అన్నిటి మధ్య సామరస్యాన్ని సాధించడమే ప్రతివ్యక్తి తన ప్రధాన బాధ్యతగా భావించాలి భ

ఎలిజబెత్ విల్‌లో ప్రదర్శనలు :

షాంబే ప్రభుత్వ వైఖరే కారణమని సమితి అధికారి వెల్లడి

ఐక్యరాజ్య సమితి జూలై 18

ఎలిజబెత్ విల్ నగరంలో నిన్న వేలాది కటాంగా మహిళలు కేకలు పెడబొబ్బలతో జరిపిన దౌర్జన్య యుత ప్రదర్శన అనాలోచితంగా అవేశపరులైన వారు జరిపిన చర్య కానేకాదనీ వాస్తవానికి అది ఉద్దేశ్య పూర్వకంగా నిర్ణీతమైన ఒక పథకం ప్రకారం సమితి బలాలకు వ్యతిరేకంగా జరిగిన చర్య అని సమితి అధికార ప్రతినిధి నిన్న ప్రకటించారు

ఈ సంఘర్షణలో మరణించినట్టుగా పేర్కొనబడుతున్న ఇద్దరు కటాంగా మహిళల మృత దేహాలను సంయుక్తంగా పరీక్షించాలని సమితి అధికార ప్రతినిధి కోరారు

గుంపును చెదరు గొట్టే నిమిత్తం సమితి బలాలు గాలిలోకి కాల్పులు జరపటానికి ఎనిగంట ముందే ఆ మహిళల మృత దేహాలను విలేఖరులకు చూపుతూ జరిగిందని ఆయన అన్నారు

సమితిపట్ల వ్యతిరేకతను ప్రబలంగా తెలియజేయటానికై షోంబే ప్రభుత్వం ఈ సంఘటనను ప్రేరేపించినట్టు ఆయన అభిప్రాయపడ్డారు

సమితి అధికార ప్రతినిధి ఆ సంఘటనకు ఖండించారు.

స్వాతంత్ర్యం కోసం ఆ గుంపు సమితి బలాలపై రాళ్ళు కర్రలతో సంఘర్షణకు దిగినట్టు ఆయన అన్నారు.

సమితి బలాలు గాలిలోకి కాల్పులు జరిపినట్టుగా పేర్కొనబడుతున్న ఇద్దరు కాక పెక్కుమంది మహిళలు గాయాలు తగిలినవి.

సమితి బలాలకు చెందిన ముగ్గురు అధికారులు ఏడుగురు సైనికులు గాయపడ్డారు.

ప్రత్యేకంగా ఆ గుంపు సమితి బలాలపై రాళ్ళు కర్రలతో సంఘర్షణకు దిగినట్టు ఆయన అన్నారు.

సమితి బలాలు గాలిలోకి కాల్పులు జరిపినట్టుగా పేర్కొనబడుతున్న ఇద్దరు కాక పెక్కుమంది మహిళలు గాయాలు తగిలినవి.

సమితి బలాలకు చెందిన ముగ్గురు అధికారులు ఏడుగురు సైనికులు గాయపడ్డారు.

ప్రధాన మార్గంపై కటాంగా దళాలు పేర్చిన అవరోధాన్ని ఛేదించుకొని మహిళల సమితి బలాల దళలో బయలు దేరిన కొంత సమయానికే మృత దేహాలు గాయపడిన వారిని విలేఖరులకు ఫోటోగ్రాఫర్లకు సమితి కటాంగా అధికారులు చూపటం గమనార్హం అని అయన అన్నారు.

ఈ సంఘటన 10-30 గంటలకు ప్రారంభం కాగా 10.35 గంటలకు షోంబే ఉమ్మడి రక్షణ ఉన్నట్టుగా సమితి కమిషనర్ అధికారి విచారించగా తెలిసిందని అయన అన్నారు

సెంట్రల్ సమితి సివిలియన్ అధికారి [illegible] వెళ్ళగా షోంబే అప్పటికే [illegible] కాని అవకతవకలు జరుగుతున్నవే. ఇద్దరు మహిళల మృత దేహాలు అక్కడ ఉన్నవి

సమితి అధికారి అనుమతిలో ఉండగా [illegible] వ్యాపారులోని వారు బయట ఆయన కారు డ్రైవరును కొట్టి కారుపై ఉన్న సమితి చిహ్నాన్ని ఊడదీసారట.

[illegible] కర్రలతో గుంపుపై సమితి [illegible] లారీ దాడి చేసారు 11-30 గంటలకు గుంపు మీదుగా గాలిలోకి కాల్పులు జరిపారు.

రోడ్డుపై సమితి బలాలు వెలకొల్పిన అవరోధం కేవలం కటాంగా సైనికులపై ఉద్దేశించింది. కావటంవల్ల పౌరులను రాజధానులకు అనుమతిస్తున్నందువల్ల ఈ ప్రదర్శనలకు హేతు వేదీలేదు

అంతే కాక ఈ గుంపును ఆ పటాకికి కటాంగా ప్రభుత్వ బలాలు ప్రయత్నించక లేదు (రాయిటర్

ఇండోనేషియా విదేశాంగమంత్రి

వాషింగ్‌టన్ పయనం

జకార్తా జూలై 18

ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేటి ఉదయం బ్యాంకాక్‌నుంచి విమానంలో బయలుదేరి వాషింగ్‌టన్‌కు వెళ్ళారు ఇరియన్ సమస్య గురించి అయన డచ్ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

ప్రపంచ సమస్యలపై డిగాల్ ఉథాంట్ సంప్రదింపులు

పారిస్ జూలై 17

అల్జీరియా విషయ తోసహా ప్రపంచగా తి సంబంధించిన పెక్కు సమస్యలపై పెంటి అధ్యక్షుడు డిగాల్‌తో సమితి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ సంప్రదింపులు జరిపారు [ఎ పి]

సుకర్నోను హత్యచేయ యత్నించారనే నేరంపై ఇద్దరికి మరణ శిక్ష

జకార్తా జూలై 17

గత మే నెల 14న ఇండోనేషియ అధ్యక్షుడు సుకర్నోపై హత్యా ప్రయత్నం చేశారనే నేరంపై ఇద్దరికి ప్రత్యేక సైనిక న్యాయస్థానం నేడు మరణ శిక్ష విధించింది. (ఎ పి.)

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ 42515

100 కిలోగ్రాముల తూకం

బుధవారం 18-7-1962

సన్నబియ్యం కొ.	68-00	80-00
ముతక బి.	50-00	53-00
అక్కులు	54-50	57-50
19 నెం బి.	52-00	58-00
గొట్టె	46-00	47-00
24 నెం బి.	37-00	38-00
యం కె కె. బి.	34-00	35-00
కుసుమ బి.	59-00	60-00
ధిల్లీ బోగాలు	34-00	35-00
కె. 12 బి.	31-00	
తెల్ల జొన్నలు	48-00	54-00
చట్టీ "	37-00	45-00
పచ్చ "	37-50	41-00
పసుపు	158-00	170-00
పెద్ద కందులు	51-00	56-00
ఎర్ర కందులు	57-50	52-50
పెసలు	47-00	51-00
మినుములు	75-00	80-30
పెసగలు	44-50	46-00
ఉలవలు	28-50	29-75
తెల్లం	58-50	65-00
మిర్చి	160-00	285-00
చింతపండు	70-00	105-00
ఉల్లిగడ్డ	16-00	18-00
గోధుమలు	57-00	70-00
మక్క గోధుమలు	62-00	63-00
ఎఱ్ఱ గోధుమలు	48-00	48-00
కుసుమలు	58-00	60-00
నువ్వులు	110-00	180-00
యిలాటి పలుకు	76-00	82-00
పెద్ద ఇలాటి	108-00	104-00
ఆముదాలు	69-00	62-00
వత్తి గింజలు	85-75	89-00
మామిడి	18-50	
పెద్ద కందిపప్పు	72-00	73-00
చిన్న కందిపప్పు	35-00	68-00
మినప పప్పు	105-00	108-00
పెసర పప్పు	33-00	68-00
పెసగ పప్పు	53-00	57-00
ఎరి పెసగ పప్పు	68-00	39-00
లంక పప్పు కొ.	48-00	52-00
ధనియాలు కొ.	55-00	34-00

దెబ్బడి భూమయ్య నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు
సిద్ధంబరీ బజార్
ఫోన్: 5260

తేజా బంగారు	126-50
కిసాన్ మార్కు బిళ్లలు	126-75
వెండి కిలో	211-00
10" గ్రాములు	2-15
సవరన్	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి. జూలై 18

బులియన్ :	
వెండి రెడి	218-00
బాయిదా	213-35
బంగారం రెడి	126-65
బాయిదా	125-90
సవరన్	97-75

ప్రతిభరలు

బెంగాలీదేశీ-	229-268
ఉమాడొలిరా	218-219
జెరి ల్లా	229--256-90
విజయ-బ్రౌచ్-	259-293

సూనెగింజలు (రెడి)

వేరుసెనగ పెద్ద	46-75
నిజాం	46-75
కోయాండల్ రెడి	48-25
అవిశె పెద్దది	39-50
" చిన్న	37-50
ఆముదాలు [మద్రాసు]	33-25
" పెద్దది	32-25
వేరుసెనగ నూనె	19-05
అవిశె "	17-30
ఆముదం [మొదటిరకం]	14-25
" [రెండవరకం]	13-90
కొబ్బరినూనె-	27-37
మిరియాలు	162-00
పాదరసం	2200
కర్పూరం	19-50
లవంగాలు	368-00

సూనెగింజల [బాయిదా]

అవిశె పెద్దవి)	40-56
" చిన్నవి)	38-87
ఆముదాలు మద్రాసు	33-00
పెద్దవి	31-75
పత్తిగింజలు జూలై	106-60
అవిశె సెప్టెంబరు	40-31



రాష్ట్రపతి డాకర్ రాధాకృష్ణన్ ఈ నెల 17వ తేదీన ప్రాంతీయ పరిశోధనాగారాన్ని సందర్శించినప్పటి దృశ్యం.

ఎగుమతి సరుకుల తనిఖీకి సలహా సంఘం నియామకం

న్యూఢిల్లీ. జూలై 18

ప్రదేశాలలో ఎగుమతిచేసే సరుకుల నాణ్యం, ఎగుమతికి ముందు సరుకుల తనిఖీ మొదలైన విషయాలలో సలహా యివ్వడానికి ఎగుమతుల తనిఖీ సలహా సంఘాన్ని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది

వాణిజ్య బోర్డు సలహాపై నెలకొల్పబడిన ఈ సంఘంపై విషయాలకు సంబంధించిన ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది

కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన వాణిజ్య వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి ఈ సంఘం అధ్యక్షులు. అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల సంయుక్త కార్యదర్శి ఉపాధ్యక్షులు సభ్యులు; భారత ప్రమాణాల సంస్థ డైరెక్టరు భారత ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగు సలహాదారు, నాగపూరు; కలకత్తాలోని వాణిజ్య పరిశీలనలు గణాంకవ్యవహారాల డైరెక్టరు జనరలు, బొంబాయిలోని ఎగుమతుల ప్రమాద బీమా కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు సరుకుల నాణ్యత నిర్ణయశాఖ డైరెక్టరు సప్లైలు డిప్యూటీ శాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం ప్రభుత్వ వాణిజ్యసంస్థ జవుళి వస్త్రాలు రాష్ట్రాల సంఘాల ఒక్కొక్క ప్రతినిధి.

అసెంబ్లీకి పోటీ చేయటం లేదని అతుల్యఘోష్ స్పష్టీకరణ

కలకత్తా జూలై 18

డా: బి. సి రాయ్ మృతి వల్ల బెంగాల్ అసెంబ్లీలో ఖాళీ అయిన చౌరంగీ నియోజకవర్గం స్థానానికి తాను పోటీ చేస్తున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తను పార్లమెంటు సభ్యుడు బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు అయిన శ్రీ అతుల్యఘోష్ నేడు ఖండించారు

పి. టి. ఐ.

పారిస్‌లో బ్రిటిష్ మంత్రితో దేశాయ్ చర్చలు

పారిస్ జూలై 18

మూడురోజుల పర్యటనపై నిన్న ఇక్కడికి వచ్చిన భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేటి సాయంకాలం బ్రిటిష్ లార్డ్ ప్రీవిసీల్ ఎడ్వర్డ్ హీత్‌తో చర్చలు జరపనున్నారు [రాయిటర్]

పత్రికల వ్యవహారాల సంప్రదింపుల సంఘం

(1వ పేజీ తరువాయి)

సంఘంలో వర్కింగ్ జర్నలిస్టుల ప్రయోజనాలకు భంగకరమైనదేమీ ఉండదు కాబట్టి ఇటి సంఘం ఏర్పాటు తమ ఆమోదాన్ని తెలియ జేయవలసిందిగా నేను వారిని కోరుతున్నాను

సంఘంలో యజమానుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందనుకోవడానికి ఏమాత్రం ఆస్కారంలేదు

వర్కింగ్ జర్నలిస్టులను రెండవ వేజ్ బోర్డు

వర్కింగ్ జర్నలిస్టుల కోసం రెండవ వేజ్‌బోర్డు నియమించాలని కేంద్ర కార్మిక శాఖ త్వరగా ఆలోచిస్తున్నది ఈ విషయమై కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అభిప్రాయాన్ని కూడ కేంద్ర కార్మికశాఖ అడిగింది రెండవ వేజ్‌బోర్డు ఏర్పాటుకు మాకేమీ అభ్యంతరం లేదని చెప్పాడు

గోలుసు పత్రికలు

ఒకే యాజమాన్యం కింద అనేక పత్రికలు వెలువడు తూండడం ఆరోగ్యకరమైన సంప్రదాయం కాదు ప్రభుత్వం ఈ విషయమై ఆదుర్దా కలిగి వున్నది.

భాషా ప్రతిపాదికన అడ్వర్టయిజ్‌మెంట్లు అలాంటివాటికి చేయడానికి ప్రభుత్వ ఒక ఫార్ములాను సిద్ధం చేసింది.

ప్రభుత్వం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద ఖర్చు చేస్తున్న భాషా పత్రికలకు, ఇంగ్లీషు పత్రికలకు సరిసమానంగా ముట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది."

పుటల్నిబట్టి ధరలు

పుటల్నిబట్టి పత్రికల ధరలు నిర్ణయించే విషయం ప్రభుత్వం పునరాలోచనజరిపి అవకాశమేర్పడిన ఉండాలని ప్రశ్నించగా "ప్రభుత్వం కోర్టు దాన్ని రద్దుచేసింది మేం చట్టానికి బద్ధులై ఉండేవాళ్ళం అసలు పరికి అంతా గొల్లున నవ్వారు. ఈ విషయమై ఎన్నడూ లేని స్థితిలో పత్రికా సంపాదకులు ఏం చేయాలో మీరు సూచించండన్నారాయన.

ఆయన ఇంకా ఇలా అన్నారు,

చిన్న పత్రికలకు

"ఉత్తమ తరగతికి చెందిన పత్రికలు

ఏనుగుల భాష

లండన్ జూలై 18

ప్రస్తుతం మలయా థాయ్‌లాండ్ భూఖండానికి వెడుతున్న నలుగురు వ్యక్తులతో కూడిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయపు జట్టు ముఖ్యమైన పరిశోధక ప్రాజెక్టులో థాయ్‌లాండ్ ఏనుగుల భాషను గూర్చి పరిశోధించడం ముఖ్యమైనది లండన్ స్కూల్ ఆఫ్ ఓరియెంటలీ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌లో పరిశోధన కోసం విషయాన్ని సేకరించాలని వాళ్ళ ఆశయం. —ఎసోసియేటెడ్ ప్రెస్—

ప్రభుత్వ శాఖలలో వ్యయకర్తనం

(1వ పేజీ తరువాయి)

శిస్తు రద్దుచేయాలన్న విజ్ఞప్తిని అయన తోసిపుచ్చారు

కౌలు దారుల చట్టం 47 వ సెక్షన్ క్రింద తెలంగాణా ప్రాంతంలో జరిగిన భూముల బదిలీలను రద్దుబడి చేయడానికి చట్టం చేయవలసిన ఆవశ్యకతపై రాష్ట్రం మళ్ళీ కేంద్రానికి ప్రాసినదని అయన చెప్పారు. కేంద్రం మొదట్లో రాష్ట్ర సలహాను అంగీకరించలేదు

శ్రీకాకుళం విశాఖజిల్లాలకు

3 లక్షల గ్రాంటు

శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో మైనర్ ఇరిగేషన్ పనుల నిర్వహణకు 3 లక్షల అదనపు గ్రాంటు ఇవ్వాలని రెవెన్యూ ఆర్థికశాఖకు ప్రతిపాదన చేసినది. వ్యవసాయ భూముల జాయింటు పట్టాలను రద్దుచేయాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించినది పట్టణ ప్రాంతాలలోని వ్యవసాయేతర భూములపై నున్న విధించడానికి కొత్త బిల్లును ప్రవేశపెట్టగలమన్నారు

తెలంగాణాలోని కొన్ని పాంతాలలో వెట్టి చాకిరీ ఇంకా అమలులో ఉన్నదని శ్రీ రామచంద్రారెడ్డి అంగీకరించారు.

రెవెన్యూ బకాయిల వసూళ్ళలో

జులుం

రెవెన్యూ బకాయిల వసూళ్ళలో జులుం జరగటం లేదని అంటూ మంత్రి శ్రీకాకుళంలో శ్రీ రామమూర్తి అనే ఆతని భార్య ఎంతోపై ఎంత మంగళ సూత్రాన్ని లాక్కొనటం ఎక్కడ కాదని మంగళసూత్రం ఉన్నా లంగరు గొలుసును మాత్రమే తీసుకోవడం జరిగినదని మంగళసూత్రాన్ని అమ్మి తచ్చారని మంత్రి వివరించారు

మూగ్గ కూటురు ధరించి చిన్నమ్మల గొలుసును కూడా తీసుకున్నారని ఈ విధంగా స్వాధీనపరచుకొన్న ఆభరణాలవిలువ 116 రూపాయలు మాత్రమేనని వాటిని ఇంకా [illegible] అయిలేదని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ సంపాదనా [illegible] లు కాలాసుగుణంగా ఉన్నాయని మంత్రి అన్నారు. మంత్రి సమాధానం విన్న తర్వాత పత్రికా నిర్మాణాలను [illegible] ఎన్ని గర్జనలు అయినా దాటించినది.

Printed by K. K. Pattabhiram B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E., Editor: Gora Sastri.

విజయవాడ ఆస్పత్రికి ఈ ప్రణాళికలో డబ్బు కేటాయించ లేదు

:(O):

అసెంబ్లీలో మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, జూలై 18

విజయవాడ ఆస్పత్రికి నూతన భవనం నిర్మాణ. కావడంతోపే ప్రస్తుతం ఆస్పత్రి వున్న భవనాన్ని 200 పడకలతో ప్రసూతి వైద్యాలయాన్ని నిర్వహించ డానికి ఉపయోగిస్తారనీ నూతన భవన నిర్మాణం ఇంకా ప్రారంభించక పోవడానికి కారణం తృతీయ పంచవర్ష ప్రణాళికలో అందుకు అవకాశం లేకపోవడమేనని వైద్య ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ యస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ నేడు అసెంబ్లీలో శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు జవాబు చెపుతూ అన్నారు ఆరోగ్య శాఖ మంత్రి ఇంకా ఇలా తెలిపారు:-

తొమ్మిది లక్షల వ్యయంతో 91 యకరాల భూమిని స్వాధీనపరచుకోవడానికి ప్రభుత్వం అవసరచర్యలు పూర్తిచేసింది. ఈమొత్తం కోసం కూడా బడ్జెట్‌లో అవకాశం కల్పించబడలేదు. ఈ సంవత్సరం తిరిగి కేటాయింపు చేసే సందర్భ లోనైనా కనీసం రెండు లక్షల రూపాలు ఇందుకు ప్రత్యేకించాలని నిర్ణయించటం జరిగింది వెయ్యిమంచాలతో సుసజ్జితమైన ఆస్పత్రి నిర్మాణానికి ఈ భూమి ఉపయోగింప బడుతుంది.

మరి కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబు చెపూ పూర్వం పి. డబ్ల్యు. డి గ్రౌండ్స్‌లో స్వర్గీయ శ్రీకళా వెంకటరావుచే శంకుస్థాపన జరిగిన తరువాత మళ్ళీ అరాయిని అక్కడినించి తీసివేసిన సంఘటన పునర్వరణ మాత్రం జరుగబోదన్నారు ఆరోగ్య శాఖ మంత్రి

బావట్ల జాలూకా కారంచేడులో ఒకటో తరగతి ఆస్పత్రి నిర్మాణం విషయం పశ్నా పరంపర నెదుర్కొంటూ శ్రీ జె. యల్. యన్. చౌధరీ అడిగిన ప్రశ్నకు జవాబు చెపూ ఆస్పత్రి నిర్మాణం జరుగాలని వేటపాలెం పంచాయితీ సమితి సిఫార్సు చేసిందని 40 000 రూపాయల రొక్కం 10,000 రూపాయల విలువ దేపే స్థలం ప్రజలు ఇచ్చారని ప్రతిపాదం గుంటూరు జిల్లా వైద్యాధికారి పరిశీలనలో ఉందనీ ఆయన తెలిపారు.

ఆస్పత్రి నిర్మాణ విషయంనిర్ణయించడానికంత ఆలస్యమెందుకు జరుగుతున్నదని శ్రీ కె యల్ నర్సింహారావు [కమ్యూనిస్టు] తెలుసుకోగోరగా తిలా ఎక్కడానికి వైద్య శాఖాధికారి పంచాయితీ సమితి ఆస్పత్రి నిర్మాణపు ఆరంభ వ్యయము, నిర్వహణ వ్యయమును భరించడానికి సమితి సంసిద్ధత విషయం లో ఉత్తర ప్రత్యుత్తరాలు నెరపుతున్నారని జవాబుగా ఆయన చెప్పారు.

ఆరంభవ్యయము నిర్వహణ వ్యయమును పంచాయతి సమితి భరించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిన అవసరమేమి కలిగిందో? అని శ్రీ కె యల్. నర్సింహారావు ప్రశ్నించగా మంత్రి విషయం పరిశీలనలో ఉంది అని మళ్ళీ అన్నారు

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు జూలై 18

చెల్లూరులోని స్వరాజ్యలక్ష్మి షుగర్స్ కార్మికులకు యజమానులకు మధ్య 1960-61లో పనిచేస్తున్న 56 మంది కార్మికులను తీసివేసిన విషయంలో సర్వర్డ్ తగా దాను గుంటూరులోని పారిశ్రామికన్యాయస్థానానికి నివేదించారు.

గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ సినిమా ఉద్యోగుల సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ పి కొటయ్యకు గుంటూరులోని కృష్ణమహాల్ యజమానులకు మధ్య కొందరి పనివారిని తీసివేసినవిషయంలో తలెత్తినవివాదాన్ని గుంటూరులోని పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించారు.

లోక్‌సభ పబ్లిక్ అకౌంట్సు సంఘం సమావేశం

న్యూఢిల్లీ, జూలై 18

పబ్లిక్ అకౌంట్సు సంఘం నిన్న పార్లమెంటు భవనంలో శ్రీ మహావీర త్యాగి అధ్యక్షతన సమావేశమై 1960-61 సంవత్సరపు రైల్వేల కేటాయింపు లెక్కలను 1962వ సంవత్సరపు రైల్వేల ఆడిట్ నివేదికలను పరిశీలించింది.

జపాన్‌లో నూతన మంత్రివర్గం

టోక్యో జూలై 18

జపాన్ ప్రధాని హాయాటో ఇకేడా నేడు ఉదయం నూతన మంత్రివర్గ సభ్యుల జాబితాను ప్రకటించారు. మాసాయోషి రాష్ట్రానంలో తెంటారో కోసా విదేశాంగ మంత్రిగా నియమితులైనారు

లిబరల్ డెమోక్రాటిక్ పార్టీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘన విజయంతో కూరింది. పార్టీ అధ్యక్షుడు ఇకేడా తిరిగి ఎన్నికైనారు. (రాయిటర్)

హిస్టారికల్ సర్వేకమిటీ

డా ఎం. రామారావు నామినేషన్

తిరుపతి. జూలై 18

యస్ వీ యూనివర్శిటీలోని హిస్టరీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. రామారావు ఇండియన్ హిస్టారికల్ రికార్డ్స్ సర్వే కమిటీకి విశ్వవిద్యాలయ ప్రతినిధిగా నామినేటు అయారు

లీజ్ కు

మాల్కాజ్‌గిరి. లాలాపేట గ్రామాలలోని 316 ఎకరాల కంటెనీ స్థలంలో వత్తులను మేపుటకేహక్కును 1962 జనవరివరకు కాలానికి లీజ్‌పై ఇవ్వబడును. మీ ఆఫర్లను ప్రాగా టూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్, పోస్టుబాక్స్ నెం 70, సికింద్రాబాద్ చిరునామాకు 1962 జూలై 25 తేదీలోగా పంపవలెను.

తంతి తపాలాశాఖ

విజయవాడలో ఉన్న డిపార్ట్‌మెంటల్ హెడ్ పోస్టాఫీసు భవనాన్ని. కొట్ట వేసేటో సహా (ప్రవారీగోడ పోస్టుమాస్టర్ క్వార్టర్సు సైకిల్ షెడ్ తప్పించి) సేలమట్టానికి పడగొట్టి ఆ సామాగ్రిని ఆ స్థలంలోంచి తొలిపోవడానికై సీలువేసిన పెండర్లను విజయవాడలోని డివిజినల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్ వారు 26-7-1962 తేదీవరకు తీసుకుందురు. పెండరు ఫారములను ఇతర వివరాలను రు. 2/- చెల్లించి డివిజినల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్ విజయవాడ చిరునామానుంచి పొందవచ్చును.

DA-2194 (6)/62